రామాయణం

రామాయణ గాన సుధ-బాల కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

రామాయణ గానసుధ

(బాలకాండము)

గ్రంథకర్త :

"కళారత్న"

పంతుల లక్ష్మీనారాయణరావు

విశాఖపట్నం - 530 016

శ్రీ వినాయక స్తుతి

శ్రీ వినాయకా	–	పార్వతి తనయ
ప్రమథ గణాలకు	–	అధిపతి వీవు
సకల లోక	–	నివాసులందరు
నిన్ను ముందుగా	–	పూజించనిచో
వారి పనులకు	–	విఘ్నము కలుగును
కావున నిన్ను	–	నే మది నిలిపితి
శ్రీ రామాయణ	–	గానము రాయగ
నా కలమందున	–	నీవు నిలువుమా

సర్వ దేవతా స్తుతి

పాలసంద్రమున	–	పవ్వళించిన
ఫల్గుణు బోధించిన	–	పార్థసారథికి
మురారి పదములు	–	మెత్తగ ఒత్తెది
ముగ్ధమోహన	–	స్వరూపిణి లక్ష్మికి
సత్యలోకమున	–	వేద పురుషులకు
శారదాభూత	–	పాదయుగమునకు
భూలోకమున	–	బుధులందరికి
ప్రణామాంజలు	–	లర్పించుచుంటిని

శ్రీ రామాయణ గానసుధ

1వ సర్గ

నారదుని, వాల్మీకి, మహాపురుషుని గూర్చి అడుగుట

1. శ్రీ రామాయణ – కల్పతరువుపై
కవికోకిల వా – ల్మీకి రచించిన
రామచంద్రుని - మధుర చరితము
భరతాత్మజుని - భవ్య చరితము
జానకీసతి – జనన చరితము
శ్రీ రామాయణ - గానసుధగ నే
బుధులు చదువగా - రచన జేసితిని
దీవెన లిడగా - కోరుచుంటిని

2. సద్గుణవంతుడు - సత్యవంతుడు
సౌశీల్యుడును – కడు శ్రీమంతుడు
సర్వ ధర్మములు - తెలిసినవాడు
సర్వ శాస్త్రములు - నుడివినవాడు
దృఢ సంకల్పుడు – ధీరోదాత్తుడు
భూతములను – ప్రేమించెడివాడు
కోప రహితుడు - అసూయ రహితుడు
శ్రీకర రూపుడు - గుణసంపన్నుడు

3. కడు ధర్మాత్ముడు - కడు కృతజ్ఞుడు
సర్వ సులక్షణ - లక్షితజాతుడు
సురాసురుల - జయించ గలాడు
సదాచారుడు - మోహన రూపుడు
కాంతిమంతుడు - కడు ధీమంతుడు
సుందర రూపుడు - సత్యవంతుడు
ధరణీయందు గల-డేని తెలుపుమని
నారదుని గని - వల్మీకి వచించెను

నారదుడు వాల్మీకికి రాముని గుణములు చెప్పుట

4. వాల్మీకిని గని - నారదుడిటులనె
అన్ని సుగుణములు - కలిగిన వానిని
ఇలలో గాంచుట - కడు దుర్లభము
ఐనను జెప్పెద - ఆలకించుము
ఇనకుల మందున - దశరథ రాజు
రాజ ఋషులలో - కడు ఉత్తముడు
వర్ణ ధర్మములు - గతులు తప్పక
పాలించెడి కడు - పుణ్యశీలుడు

5. దశరథ భూపతి - ప్రథమ కుమారుడు
రఘురాముడు - నారాయణ తేజుడు
ధనుర్విద్యలో - అగ్రగణ్యుడు
ధర్మ నిరతుడు - సత్య సంధుడు

ఏకపతీ వ్రతు - డార్త శరణ్యుడు
పితృవాక్య పరి - పాలకు డాతడు
శ్రీకర రూపుడు - గుణ సంపన్నుడు
రవితో సముడగు – తేజోవంతుడు

6. కమల పత్రాయత – నేత్రుడాతడు
శోభించెడి సర్వాం – గ సుందరుడు
ఓర్పునందునా – ధరణి సమానుడు
కీర్తియందు దే - వేంద్ర సమానుడు

వర్ణ ధర్మముల – నాచరించెడి
సత్యధర్ముడు - శత్రునాశకుడు
సకల వేదముల - సారమాతడు
సర్వలోక ప్ర - సిద్ధ చరిత్రుడు

7. బాహ్యాంతరముల - శుద్ధి గలవాడు
ఆశ్రిత జన సం - రక్షకు డాతడు
సర్వ సంపదలు - కలిగినవాడు
వ్యసనలకు తా - బాధ నొందడు

అపకారులందు - కృప జూపెడివాడు
గాంభీర్యమున - కడలి యాతడు
కోపమందు కా - లాగ్ని సమానుడు
ధరణి గాచగ వచ్చె - అవతారమూర్తి

8. శ్రీ రఘురాముని - చరిత మంతయు
కడు విశదముగా - పలికె నారదుడు
వీనుల విందుగ - రామ చరితమును
విని వాల్మీకి - కడు మోదముతో

నారదమునికి - పూజలు సలుప
వాల్మీకిడిన – పూజలందుకొని
సంతసించి ఆ - నారదమౌని
అంబర వీధిని - అరిగె నాకము

1 వ సర్గ సంపూర్ణం

2వ సర్గ

వాల్మీకి తమసానదీతీరము జేరుట

9. బాలభానుని - లేత కిరణములు
అన్నిదిశల ప్ర - సరించుట గాంచి
ముని వాల్మీకి - స్నానాదుల కని
భరద్వాజుడను - శిష్యుని బొక్కని
వనమునందు గల-సొగసులు గాంచుచు
మనమునందు కడు సంతస మొందుచు
తమసానది తట - సీమలందు గల
నిర్మల జలముల - రేవును జేరెను

10. వలువలు దెమ్మ్మ - నిర్మల జలముల
స్నానాదులను - నే సలిపెదనన
వల్కలంబులు - శిష్యుడీయగా
కలహ భోజనుడు - కడు విశదముగా
వివరించిన శ్రీ - రాము చరితము
కడు ముదమ్మ్మున - మనమున మెదలగ
తాపసి కనులకు - గోచరించెను
రతికేళి దేలు - క్రౌంచ మిథునములు

బోయవాడు క్రౌంచపక్షిని జంపుట

11. ఆనందముతో - కమ్మగ కూయుచు
పొదలమాటున - రతి పరవశమున
తేలియాడెడి - క్రౌంచ పక్షులను
గాంచినంతనే - నిషాదుడొకడు
పటు దర్పమ్మున - శరమును వదలగ
పురుష క్రౌంచము - నేలను గూలగ
భర్తను గనిన - ఆడక్రౌంచము
తల్లడిల్లెను - తప్త హృదయయ్యై

వాల్మీకి నిషాదుని శపించుట

12. అది గాంచిన ఆ - పుట్టపుట్టువుకు
ఎడద ద్రవించి - కలత నొందెను
ఆనందముతో - క్రౌంచ దంపతులు
రతిలో నుండగ - క్రూరాత్ముడవై
పెనిమిటి దృంచిన - ఓ కిరాతు డా
మనజాలవు నీ - వెంతో కాలము
చేసిన పాపము - ఊరకపోదు
అని శాపమిడె - పుట్ట మునివరుడు

13. పుట్టపుట్టుమని - నోటను వెడలిన
వాక్యమంతయు - శ్లోకరూపమై
సమపాదములఁ - సమాక్షరములఁ
ఛందోబద్ధమై - లయాన్వితముగా
అతి మధురముగా - గానము జేయఁగ
నోటను వచ్చిన - శ్లోకము మరిమరి
ఆనందముతో - వల్లె వేయుచు
మునివరుఁడెంతో - సంతసమందెను

14. తన మనమున జని - యించిన శోకము
అనుకోని విధి - శ్లోకరూపమై
తన వాక్కునఁబడ - దాని ప్రభావము
మనసారఁగ తన - ఎదను దలంచుచు
స్నానాదులను – ముగియించుకొని
ఆశ్రమంబునకు – ఏఁగె మునివరుఁడు
భరద్వాజుఁడు – కలశము నిండుగ
జలము నిడుకొని - చేరె ఆశ్రమము

బ్రహ్మ వాల్మీకిని జూడవచ్చుట

15. దేవగణంబులు – భక్తితో కొలువగ
రంగుబంగారు - సుందర శిబికను
రాజ హంసలు – చక్కగ మోయగ
వేదనాదములు - శుభశకునములిడ
ముని వాల్మీకి – ఆశ్రమంబు దరి
అవతరించెను – కమలాసనుడు
నలువను గాంచి - అచ్చెరు వందిన
మునివరు డొకపరి – స్తబ్దుడాయెను

16. తదుపరి క్షణమున - మునినాథుండు
అతుల భక్తి తన - మనమున పొంగగ
ప్రణతు లర్పించి - పూజలు సలిపి
మనసారగ ప్ర – దక్షిణలు జేసి
అర్ఘ్య పాద్యములు - భక్తితో నొసగి
ఆసనమున – ఆసన్నుని జేయగ
నలువ మనమున - సంతస మొంది
కుశలము లడిగె – వాల్మీకిని గని

నలుగ, వాల్మీకిని, రామచరితమును రచింపుమని కోరుట

17. దుష్ట నిషాదుడు – దారుణముగ్గా
పుంఖ క్రౌంచమును - గూల్చిన
విధమును
పతి మరణముగని - కడు విలపించెడి
ఆడ క్రౌంచము – రోదించుటయు
తా దిట్టి నది - తన నోటబడి
సుశ్లోకముగా - బయలు వెడలుట
ఎటుల జరిగెనో – వివరింపుమని
వాల్మీకడిగెను - అంజలి ఘటించి

18. మునిపథోత్తమా - నా అనతిపై
భారతిదేవి - నీ నోట వెడలె
నీపు నుడివినది - శ్లోకమేనని
నాకమునివరుడు - నుడివిన రీతిగ
లోకోత్తరమగు - రామచరితము
శ్లోకరూపమున - రచన జేయుమని
తన అభీష్టము - నెరవేర్చుమని
నలువ కోరె ఆ - పుట్టి పుట్టువును

19. రఘుకులోత్తముని - రామచంద్రుని
చరిత మందున - సకల విషయములు

నీవు గనినవి - కానకున్నవి
గాంచెదవికపై - నా ఆశీస్సులచే

కడు మధురముగా - నీవు రచించెడి
రామ చ-తము - లోకోత్తరమగు

వీడు విచారము - నీ మనమ్మున
అని దీవెనలిడె - చతురాననుడు

20. ధరణియందు గల - పుణ్యనదులును
పుణ్య నగములు - నాలుగు శరదులు

ఎంత కాలము - జగతిని గాచునో
అంత కాలము - రామాయణము

అదికావ్యమై - ఒప్పుచుండును
అదికవిగ నీ - వలరారెద వని

వాల్మీకిని గని - బ్రహ్మదేవుడు
వరము లొసగి - అదృశ్యు డాయెను

2 వ సర్గ సంపూర్ణం

3, 4, 5 వ సర్గలు

అయోధ్యా పుర వర్ణనము

21. సరయూనదీ - తీరమ్ము నందున
వినుతి కెక్కెను - కోసల రాజ్యము
స్వర్గ పురమ్ముతో - సమానమైనది
సత్య లోకముతో - సాటియైనది
అలకాపురితో – తులతూగునది
ముజ్జగమ్ముల - మేరొందినది
కోసల రాజ్యపు – రాజధానిగా
అలరారెను అ – యోధ్యా పురము

22. పన్నెండు యోజనాల - పొడవునుగలిగి
మూడు యోజనాల - వెడల్పునుగలిగి
కడు విశాలమగు - వీధులు గలిగి
శిల్ప సంపదలు - నిండుగ గలిగి
గగన చుంబిత - హేమ సౌధముల
కడు సుందరమగు - గోపురములతో
ఎత్తున ఎగురు – పతాకములతో
శోభిల్లెను అ – యోధ్యా పురము

23. అతి దుర్గమమగు - ప్రాకారములతో
కడు అగాధమగు - కంటకములతో

ఉన్నతమైన - కోట బురుజులతో
వేనకు వేల మర - ఫిరంగులతో

ఆయుధ యుం - క్రాగారములతో
రథ గజ తురగ - పదాతి దళములతో

మంత్రి సామంత - దండ నాథులతో
శోభిల్లెను అ - యోధ్యా పురము

24. రాచవీధుల - రత్నరాసులతో
పలు విధంబులగు - వ్యాపారులతో

కప్పము గట్టు - సామంతులతో
నిపుణత గలిగిన - మహా శిల్పులతో

చిత్రకారులు - మహా నటులతో
అప్సరల బోలు - నర్తకీ మణులతో

ఉత్తమ జాతి - మగువల తోడ
శోభిల్లెను అ - యోధ్యా పురము

25. మణిమయ శోభిత - కాంచనమయమై
పున్నమ చంద్రుని - సరితూగునవి
వైడూర్యముల - శోభిల్లునవి
స్ఫటిక నిర్మితమై - వెలుగొందునవి
కనక శిల్పముల - నిండియున్నవి
దంతపు పనులతో - అలరారునవి
నగరమందు గల - కట్టడములతో
అలరారెను ఆ - యోధ్యా పురము

26. లలిత కళలకు - నిలయము నగరము
కొందరు మృదంగ - నాదము జేయగ
కొందరు మగువలు-గానముజేయగ
నాట్యము జేసెడి-కొందరు లలనలు
వాయులీనములు - వీగియలెన్నో
వాయించెడి మరి - కొందరు మగువల
చందనాగరు – ధూపమ్ములతో
అలరారెను ఆ – యోధ్యా పురము

27. నాల్గు వేదములు – పఠనము జేయు
వేద పండితులు – ఋషి సమానులు
సద్గుణవంతులు - సత్యసంధులు
చాతుర్వర్ణులు – ధర్మదాతలు
ముసల ముద్గరా - ద్యాయుధములతో
డాలూ కత్తుల – కరములు దాల్చి
అటునిటు తిరుగెడి - వీర విహారుల
శోభిల్లెను అ - యోధ్యా పురము

28. పలుపలు రకముల - పూదండలతో
కడు ఇంపుగ వెలు - గొందెడి గృహములు
అంతఃపురముల - ఆరామములా
వెండితొ పైడితొ - మెరయుస్థంబముల
మణిమయ శోభిత - మంటపమ్ముల
వజ్ర ఖచితమగు – ఆసనమ్ముల
క్రీడాచలముల - కేళీ గృహముల
శోభిల్లెను అ – యోధ్యా పురము

29. చిత్రశాలలు - చైత్యశాలలు
తోటలు తోపుల - పూపొదరిండ్లు
బావులు సరసుల - సుక్షేత్రముల
సుధారసమ్ముతొ సరియగు జలముల
గోసమూహముల - పాడిపంటల
వింత వింతలగు - పక్షులు మృగముల
సిరి సంపదల - ఆట పాటలతో
అలరారెను అ - యోధ్యా పురము

3 4 5 సర్గలు సంపూర్ణం

6 వ సర్గ

దశరథ మహారాజు వర్ణన

30. కోసల దేశము - పరిపాలించెడి
దశరథరాజు - మహాపురుషుడు
వర్ణ ధర్మములు - గతులు తప్పక
పాలించెడి తడు - పుణ్యశీలుడు
కీర్తియందు దే - వేంద్ర సమానుడు
రాజ ఋషులలో - తడు ఉత్తముడు
రాజనీతిని - దప్పనివాడు
సర్వ జనులకు - ప్రీతిపాత్రుడు

33. ఆ నగరంబున - అల్ప గుణులును
విరహితార్దులు - కామపరులును
రోగగ్రస్తులు - అవిద్వాంసులు
నాస్తికులు పా - పిష్టివారును
ఆత్మ వివేక వి - నాశకులును
అల్పభోగులు - అవదాన్యులును
యూగ రహితులు - అసూయాపరులు
కానగరా ర - యోధ్యా పురిని

34. ఆ జిని వీడి - పరుగిడువానిని
ఆ జిని ఓడి - లొంగినవానిని
ఆయుధము లేక - నిలచిన వానిని
ఒంటరివాడై - చిక్కిన వానిని
శత్రువైనను - శరణుడిగినచో
అభయ మొసగెడు - ధీమంతులు గల
అయోధ్య నగరిని - పరిపాలించెడి
దశరథ రాజు - మహా పురుషుడు

6 వ సర్గ సంపూర్ణం

7వ సర్గ

దశరథ మహారాజు అశ్వమేధ యాగమును జేయదలంచుట

35. కౌసల్య సుమిత్ర - కైకనామములు
దశరథేశున - కర్ధాంగినులు
వశిష్ట మహాముని - వామదేవులు
ప్రధానమైన - పురోహితులు
అర్థ సాధక - దృష్టి జయంతులు
విజయ సిద్ధార్థ - అశోకమంత్ర పాల
సుమంత్రాదులను - మంత్రివరులతో
దశరథ రాజు - ఏలెను సయోధ్యను

7వ సర్గ సంపూర్ణం

8వ సర్గ

36. సిరి సంపదల - తులతూగినను
భోగ భాగ్యముల – తేలియాడినను
సంతతి లేదని - చింత చెందిన
దశరథ రాజు - కడు యోచించి
తన వంశము కడు - వృద్ధి చెందెడి
అశ్వమేధమును - జేయగ నెంచి
మంత్రి సామంత - దండనాధులను
కుల గురువుల-రప్పించె కొలువుకు

37. పుత్రవరులను – బడయుట కొరకు
వానిగ వ్రతములు - జేసితినెన్నో

సకల తీర్థముల – గ్రుంకితి నేను
నా ఆశలు ఫలి - యించగ లేదు

అని మనమున గల - అశ్వమేధమును
గుల గురువగు – వశిష్టునకు దెల్పి

గురు ఆశీస్సులు – శిరమున దాల్చి
మంత్రి సుమంత్రుని - జూచి పలికెను

38. గురు నానతిని – మనమున నిడుకొని
సరయూనది తటి - ఉత్తరమందున

శాస్త్ర నియతిని – వీడకుండగా
రక్షక భటులతో - పురోహితులతో

యజ్ఞభూమిని – నిర్ణయింపుడని
యజ్ఞశాలను – లక్షణరీతిని

అతి త్వరితముగా - నిర్మింపుడని
మంత్రి సుమంత్రుని-జూచి పలికెను

39. శాస్త్రబద్ధముగ - శాంతి క్రియలను
ఎల్లవేళలా - జరుపవలయును

అపరాధములు - జేయగరాదు
విఘ్నంబులు కలి - గింపగ రాదు

యాగ క్రమమున - దోషము లుండిన
యజ్ఞకర్త అట - అనువులు వీడును

కావున గురువులు-ఋత్విజులందరు
శాస్త్ర పద్ధతిని - క్రతువు నడుపుడనె

40. అటుల పలికెడి-దశరథుని గని
ఓ మహారాజా - ఓయి మహాత్మా

పుణ్య పురుషులు-జేయుకార్యముల
విఘ్నము లెన్నడు - పొడగాంచవని

అయినను మేము - సమర్థత తోడ
నిర్వహించెదము - యాగము శాంతము

అని నరనాథుని - అనుమతిని గొని
వెడలె మంత్రులు-మందిరములకు

41. అంత దశరథుడు - గురుసత్తములతో
అనుమతి గైకొని - ఆనందముతో
తన మందిరము - జేరిన పిమ్మట
మువ్వురు సతులను - జేర బిల్చుకొని
సంతతి బొందగ - అశ్వమేధమును
యాగము జేయగ - నిర్ణయించితిని
గావున మీరును - దీక్ష బూనుడన
మువ్వురు సతులు - మురిసిరంతట

8 వ సర్గ సంపూర్ణం

9 వ సర్గ

సుమంత్రుడు దశరథ భూపతికి సనత్కుమారుని వచనములు దెల్పుట

---

42. మంత్రి సుమంత్రుడు - ఒక దినంబున
ఏకాంతముగా - దశరథేశునితో
పూర్వమందున - ముని సభయందు
భూత భవిష్యత్ – వర్తమానములు
దెలియ జెప్పగల - సనత్కుమారుడు
అశ్వమేధమును - మీరు జేతురని
సంతతి మీరు - బడయుగలరని
ప్రస్తావించుట - నే వినియుంటిని

ఋష్యశృంగుని వృత్తాంతము

43. కాశ్యపు డనెడి - ఋషి సత్తముని
పుత్రివర్యుడు - విభాండకుండు
అతని సుపుత్రుడు - ఋష్య
శృంగుడు
వనాంతరంబుల - పెరిగినవాడు
మగువల నెన్నడు - చూడనివాడు
విషయ వాంఛలు - తెలియనివాడు
బ్రహ్మచర్యమున - భాసిలువాడు
నిత్య సుచరితుడు-ఋష్యశృంగుడు

రోమపాదుని చరిత్ర

44. ఆ సమయంబున - అంగదేశమును
అతి బలశాలి - కడు దర్పుడగు
రోమపాదుడను - ధరణీనాథుడు
ధర్మము వీడి - ఏలుచుండెను
ధర్మ దేవతను - వీడుటచేత
బహు వత్సరములు - వానలు లేక
భువిని క్షామము - తాండవించెను
దేశప్రజలు - అల్లాడిపోయిరి

45. అతి దుర్భరమగు - క్షామము గాంచి
రోమపాదుడు - కడు చింతించి

ధర్మము వీడి - పాపినైతినని
ఆ క్షామమునకు - తా కారణమని

వేదశాస్త్ర చయ - కోవిదులైన
పండితోత్తముల - రావించుకొని

దోషము తొలగెడి - దారి జూపుమని
మరి మరి వేడెను - రోమపాదుడు

46. విభాండక ముని - ప్రియ కుమారుడగు
ఋష్యశృంగుని - తపోగరిష్టుని

యోచన జేసి - రావించుకొని
ఉచిత రీతిని – సత్కరించుడని

కడు గుణవతియు - రూపవతియగు
రాజకుమారిని – శాంతాదేవిని

ఋష్యశృంగునకు-పాణిగ్రహణము
సలుపవలెనని - విజ్ఞులు దెల్పిరి

47. విజ్ఞులు నుడివిన - సూచనను విని
రోమపాదుడు - సంతసమొంది

మంత్రి పురోహిత - దండ నాథులతో
ఋష్యశృంగుని - గొని తెమ్మనెను

ఆ మాటలు విని – వారలందరు
భయ కంపితులై – ఇటుల పలికిరి

ఋష్య శృంగుని - గొని తెచ్చినచో
విభాండకుండు - మము శపించును

48. మాకు సాధ్యము – కాని మార్గము
వేరొకటున్నది – అది నుడివెదము

రతి క్రీడలలో – ఆరితేరిన
వారకాంతలను - అటకు పంపిన

వారికి లోబడి – ముని సుతుడంతట
మన రాజ్యములో - అడుగిడవచ్చును

అపాయము లేని - ఉపాయమిదేనని
విజ్ఞులు దెలిపిరి – రోమపాదునకు

9 వ సర్గ సంపూర్ణం

10 వ సర్గ

వారకాంతలు ఋష్యశృంగుని తోడ్కొని వచ్చుట

49. నరపతి ఆనతి - శిరమున దాల్చి
కడు సుందరులగు - వారకాంతలు
విభండకముని - లేని సమయమున
ఆశ్రమవాటిక - జేరెరందరు
ఋష్యశృంగుని – గాంచినంతనే
పొదలమాటున – పొంచి యుండిరి
పూలను గోయగ - ఋష్యశృంగుడు
బయటకు రాగ – వేశ్యలు జేరిరి

50. వీణాతంత్రిలు – మీటిరి కొందరు
మృదంగ నాదము - సలిపిరి కొందరు
నృత్య గీతములు – జేసిరి కొందరు
మోదము గూర్పగ - జేరిరి కొందరు
స్తనముల నిచ్చి – కౌగిట జేర్చిరి
వనములలోన - లేని ఫలములని
ఋష్యశృంగుడు-కడు పరవశమున
ఆస్వాదించెను – వారి స్తనములు

51. ఘోరాటవిలో – ఒంటిగ నీవు
జరియించుటకు - కారణమేమని

అతి మధురముగా - అడిగె వనితలు
వారకాంతలను - ఋషులే అనుకొని

విభాండక మౌని - ప్రియ తనయుడను
ఋష్యశృంగుడని - వరలువాడను

వనాంతరముల - పెరిగినవాడను
అని పిలచెను తన - ఆశ్రమమ్మునకు

52. అర్ఘ్యపాద్యముల - పూజలు చేసెను
ఫలముల నెన్నో – ప్రీతిగ నొసగెను

విభాండకుండు - వచ్చు వేళగని
వారకాంతలు - వేగమె మరలిరి

వారిని మదిలో - మరిమరి తలచుచు
మదన తాపమును - చెందినవాడై

నిలకడ లేక - అటునిటు తిరుగుచు
వారికొరకు వీ – క్షించుచుండెను

53. జప తపములందు - నిలకడ కుదరక
మరునాడంతట - ఋష్యశృంగుడు
ఏగిన వేశ్యలపై - మరులు గొన
మదన తాపమున-ఒడలు మరుగగా

ముందురోజున - కలసిన తావుకు
వడివడి వెడలెను - వేశ్యల గాంచగ
అటుల వచ్చెడి - ఋష్యశృంగు గని
తమకు లొంగెనని-వేశ్యలు మురిసిరి

54. కాలి అందియలు - గలగలలాడగ
కర కంకణములు - స్వరములు ఇడగ
చెంతకు చేరి - కడు కవ్వించి
గతము కన్న ఈ - నాడు మిన్నగా

నిన్ను మేము కడు - సత్కరింతుమని
మా సదనములకు - మాతో రమ్మని
పలుపలు రీతుల - మోహితు జేసి
అంగదేశముకు - తోడ్కొని పోయిరి

55. ఆనందములో - ఋష్యశృంగుడు
అంగదేశమున - అడుగిడి నంతనె

గగన భాగమున - కారు మేఘములు
కడు దట్టముగా - అలముకున్నవి

ఘర్జన జేయుచు - మెరపులు మెరయుచు
కుంభవృష్టిగా – కురిసె వానలు

నదీ నదములు - బావులు సరసులు
తృప్తిగ నిండి - పొంగి పొరలెను

56. రోమపాదుడు - ఎదురుగ వచ్చి
ఋష్యశృంగునికి - స్వాగతమిడెను

అర్ఘ్యపాద్యములు-పూజలు సలిపెను
మోసముచే ర - ప్పించినందులకు

మన్నింపుమని – మరిమరి వేడి
సద్గుణరాసి - సౌశీల్యవతి

తన సుతయగు - శాంతాదేవిని
పరిణయమాడగ - కోరె వినయముగ

శాంతా ఋష్యశృంగుల వివాహము

57. రోమపాదుని – కోరిక ముదమున
ఋష్యశృంగుడు - సమ్మతించగా
మునులు జనులు కడు - మోదమందగా
శుభముహూర్తమున - నరపతి యపుడు
తన సుత శాంతనిడి - ఋష్యశృంగునకు
కడు వైభవముగ - పెండ్లి జేసెను
శాంతా దేవితో - ఋష్యశృంగుడు
సుఖశాంతులతో - కాలము గడపెను

58. జనులందరు కడు - ఆనందముతో
పాడిపంటల - ధన ధాన్యాలతో
క్షామముడిగి కడు - హాయిగ నుండగ
ప్రజలందరను – కన్న బిడ్డలటు
రోమపాదుడు – రాజ్యమేలెను
అని వివరముగా - తాను వినినది
తిలకించినది - వివరించెను ఆ
మంత్రిసుమంత్రుడు - దశరథేశునితో

59. కావున నీవు - ఋష్యశృంగుని
రావించుకొని - క్రతువు జరిపిన
వంశ తిలకులగు - నల్వురు పుత్రులు
బడసి నీవు కడు - ధన్యుడగుదువు
సనత్కుమారుని - పలుకులన్నియు
యథావిధిగ ఇక - జరిగి తీరునని
మంత్రి సుమంత్రుడు - దశరథ రాజుని
గాంచి పలికెను - కడు మధురముగా

(10 వ సర్గ సంపూర్ణం)

11 వ సర్గ

60. మంత్రి పలికిన - శుభకరములగు
వాక్కులు వినిన - దశరథేశుడు
మువ్వురు సతులను - ముని వశిష్ఠుని
మంత్రి పురోహిత - దండనాథుల
తగు పరివారము - వెంట నిడుకొని
వనములు పల్లెలు - వివిధ వాహనులు
నగములు పురములు - నతిక్రమించుచు
రోమపాదుని - రాజ్యము జేరెను

కోసలేంద్రుడు - వచ్చుట తెలసి
రోమపాదుడు – ఎదురుగ నేగి

దశరథాదులను - సన్మానించెను
రోమపాదుని - రాజ సౌధమున

నిర్మల తేజుని - సచ్చరితుని
నిత్యకర్మ దీక్షా - పరతంత్రుని

ఋష్యశృంగుని - గని దశరథుడు
మనమునందు - కడు సంతసించెను

12. రోమపాదుడు - ఋష్యశృంగు గని
దశరథ రాజు – నాకు బంధువు

తన కుమార్తెయగు - శాంతాదేవిని
నాకు తనయగా - జేసినవాడు

నేనెటు మామనో - ఇతడు మామయగు
అని పలికిన తన - మామ మాట విని

ఋష్యశృంగుడు - శాంతాదేవియు
ఆయోధ్యపతికి - అంజలులిడిరి.

దశరథుడు రోమపాదునితో తన మనోభీష్టము తెలియజెప్పుట

63. వంశోద్ధారకులు - గు పుత్రులను
బడయుట కొరకు – అశ్వమేధమును
యాగము జేయగ - నిర్ణయించితిని
ఆ క్రతువును నెర - వేర్చ గలాడు
నీ యల్లుడగు – ఋష్యశృంగుడు
కావున శాంతా – ఋష్యశృంగులను
నా పురమునకు – నాతో బంపి
కోర్కె దీర్చుమని – కోరె దశరథుడు

64. సంతతి కొరకై - క్రతువు జేయగా
శాంతాదేవికి – జనక పితయైన
ఆయోధ్యాధిపతి - ఏగుదెంచెను
క్రతువును నీవు – సఫలము జేయగ
మామ దశరథుడు - కోరుచున్నాడు
శాంతయు నీవు - నయోధ్యకు బోయి
వారి కోరికను - సమ్మతింపుమని
రోమపాదుడు - కోరె అల్లుని

65. తన మామయగు - రోమపాదుని
విన్నపము విని - ఋష్యశృంగుడు
సమ్మతించెను - కడు ముదమ్మున
దశరథేశునకు - పూజలు సలిపి
తన ప్రియ సతియగు - శాంతాదేవితో
వేదప డితుల - వేదనాదముతో
మంగళ ధ్వనులు - మిన్నుముట్టగా
పయనించెను - అయోధ్యపురికి

66. అయోధ్యాపురి - వీధులన్నియు
సొంపగు ముగ్గుల - తీర్చిదిద్దిరి
సుగంధరంబగు - తోరణాలతో
గృహములన్నియు - అలంకరించిరీ
మంగళధ్వనులు - మిన్నుముట్టగా
శాస్త్ర సమ్మతిని - ఋష్యశృంగుని
బహు విధంబుల - పూజలు సలిపి
అంతఃపురమున - కాహ్వానించిరి

67. శాంతాదేవికి - ఋష్యశృంగుడు
పరిచారికల - సేవలందుచు
అనందముగా - గడపుచుండెను
పుణ్యాదంపతుల - పాద స్పర్శతో
అయోధ్యపురము - పావనమాయెను
అని కడు మోదము - నొందిరి జనులు
మధుమాసంబున - యజ్ఞారంభము
శుభప్రద మనె - ఋష్యశృంగుడు
(11 వ సర్గ సంపూర్ణం)

12 వ సర్గ

దశరథుడు ఋష్యశృంగునితో యజ్ఞారంభము జేయుమని కోరుట

---

68. మధుమాసంబున - దోషరహితమగు
పూర్ణిమ దినమున - దశరథరాజు
ఋష్యశృంగునికి - వరణంబిచ్చి
యజ్ఞారంభము - గావింపుడని
మరిమరి వేడెను - కడు విధేయుతను
యాగము జేయగ - వలసినవన్నియు
కడు సమృద్ధిగా - సమగూర్చుడని
పురోహితులతో - రక్షకభటులతో
యజ్ఞాశ్వమును - వదలవలెనని

69. వామదేవ జా - బాలి కాశ్యప
సుయజ్ఞాదులు - భూసురోత్తములు
సుమంత్రాదిగ - అష్టమంత్రులు
ఋష్యశృంగ వ - సిష్టాది ఋషులు
దశరథేశుని - ప్రస్తుతింపగా
మీ కృప కటాక్ష - వీక్షణాలను
నాపై జూపిన - సంతతి బడతును
అని వారలకు - అంజలి ఘటించె

70. తలచిన కార్యము - సఫలమగునని
నలుగురు పుత్రుల - బడయగలవని
నీ జననమిక - సార్థకమగునని
సురుచిర కీర్తిని - పొందెద వీవని
దశరథుని గని - ఋష్యశృంగుడు
ప్రీతిగ పలికి - దీవెనలిడగా
శుభముహూర్తమున - యజనాశ్వమును
వదలినారు కడు - ఉత్సాహముతో

(12 వ సర్గ సంపూర్ణం)

13 వ సర్గ

71. యవనాశ్వమును - వదలిన పిమ్మట
మరో వసంతము - వచ్చు సమయాన

ముని వసిష్ఠుని - అసతి మేరకు
శిల్పకారులు - చిత్రకారులు

నాట్యాచారులు - మహానటులును
వేనకు వేల – కొల్మితులెందరో

వాసయోగ్యముగు - గృహములనెన్నో
యజ్ఞముకై ని - ర్మించిరి పురము

72. ఆహ్వానములు - అందిన వెంటనె
మిథిలానాథుడు - రోమపాదుడు

కాశీ నరపతి - కేకయరాజు
మగధ కోసల - మహారాజులు

కురుపాంచాల - ధరణీపతులు
దక్షిణదేశపు - నృపతులెందరో

రత్నరాసులు . పలు కానుకలు
దశరథుని కసగిరి - యజ్ఞము కొరకు

73. యజ్ఞార్థము - నిర్మించిన పురము
కలకలలాడెను – బంధు జనులతో

సరయూ తీరము - కిటకిటలాడెను
వసతులన్ని కడు - సౌకర్యములతొ

కుదిరెను నూతన - పురము నందున
భక్ష్య భోక్ష్యముల – నారగించిరి

ప్రీతిగ పొంచి – సన్మానములు
చాతుర్వర్ణ్యలు - తృప్తిని బొందిరి

74. నిర్ణయించిన - శుభ ముహూర్తమున
మంగళ ధ్వనులు - మారుమ్రోగగా

స్వస్తి వచనములు - పలుకుచుండగా
పసిష్టాది ద్విజ - పుంగవులెందరో

వెంట నడువగా – దశరథేశ్వరుడు
ప్రవేశించెను – యజ్ఞవాటికను

ఋష్యశృంగుడు - వేదోక్తముగా
అశ్వమేధమును – ఆరంభించెను

13 వ సర్గ సంపూర్ణం

14వ సర్గ

75. అటుల వత్సరము - గడచిన పిమ్మట
దేశ దేశముల - తిరిగిన అశ్వము
సరయూనది తటీ - తీరమందు గల
యజ్ఞ వాటికను - ప్రవేశింపగా
ముని ఆజ్ఞను గొని - అట బంధించిరి
కల్పసూత్ర విహి - తాను సారముగ
క్రియము తప్పక - సర్వకర్మల
ఆశ్వారాధన – గావించిరి

76. విఘ్నము లేవియు - కలుగకుండగ
దోషము లేవియు - దరి రాకుండగ
కర్మ దేవతల - కడు ప్రార్థించి
ప్రాతస్సవనము - ప్రీతిగ జేసి
హవిర్భాగము - సురపతికిచ్చి
సోముని కడు - రీతి స్తుతించి
అటు పిమ్మట మా - ధ్యందిన సవనము
తృతీయంబుగా - పూర్తి జేసిరి

77. యాగశాస్త్ర వి - జ్ఞాన తతులగు
ఋత్విజులంత – యజ్ఞ వేదికకు
మధ్య భాగమున - ఇరువదియొక్క
యూపసంస్థితి - అలరారగజేసి
ఉత్తమాశ్వమును - జలచరములను
పన్నగములను - జంతు సంతతుల
మూడు శతముల-గ్రామపశువులను
యూపంబులకు - వరుసగ గట్టిరి

78. పదియు ఎనిమిది - ఇటుకల తోడ
అగ్ని కుండమును - వేదోక్తముగా
అట నిర్మించిరి - కడు నేరుపుతో
స్తంభములకు - బంధింపగ బడిన
మూడు నూరుల - గ్రామ పశువులను
యాగాశ్వమును - విశనము జేయగ
దశరథేశుని - పట్టపురాణి
కౌసల్యాసతి - అట కేతెంచెను

79. కడు వినయముగా - యవనాశ్వమునకు
పూజలు సలిపి - ప్రదక్షిణలు జేసి
హోమఖడ్గమున - విశనము జేసి
ధర్మసిద్ధికై - స్థిరచిత్తముతో
రేయి గడిపె - మృతాశ్వము చెంత
మరసటి దినమున - అశ్వమేధస్సు
హుతాసునకు - హోమము జేయ
అగ్ని కుండమున - ధూప మొగసెను

80. దశరథ నరపతి - ధూపము పీల్చెను
అటు పిమ్మట - పదియారు ఋత్విజులు
మంత్ర విధిని - శాస్త్రానుసారముగ
అశ్వాంగములను - హోమము జేసిరి
చతుష్టోమమును - తొలి దినంబును
ముకల్యంబు ద్వి - తీయ దినంబును
మతిరాత్రంబు తృ - తీయ దినమును
క్రమముగ జరిపిరి - వేదోక్తముగా

దశరథ మహారాజు భూదానములు జేయుట

81. తూర్పు భాగము - హోతకునిచ్చెను
ఉత్తరభాగము - ద్గాతకు నిచ్చెను
పడమటిభాగము - ధ్వర్యునకిచ్చెను
దక్షిణ భాగము - బ్రహ్మకు నిచ్చెను
రాజ్యమెల్లబు - త్విజులందరకు
దానమిచ్చెను – దశరథ రాజు
దానములందిన - బుత్విజులందరు
దశరథేశునితో - ఈ విధి పలికిరి

82. ప్రజలందరినీ - కన్నబిడ్డలటు
కంటికి రెప్పలె - కావు గాచెడి
ధరణీ పతులకె - భూమండలము
తాపసులగు - మాకేల ఈ ధరణీ
దానము చేసిన – సకల ధాత్రిని
నీవే గైకొని - ధర్మ నిరతిని
ధరణీకి బదులు - తోచినదిమ్మని
ప్రీతిగ విడచిరి - భూభాగములను

83. వారి అభీష్టము - దీర్చు నెపమ్మున
రత్నరాసులు సు - వర్ణరాసులు
గోసహస్రములు - దానము జేయు
ఋత్విజులందరు - ప్రీతిగ గైకొని
ఋష్యశృంగ వ - సిష్టాదుల గాంచి
కానుకలుగ మన - కందిన సంపద
మిగిలినవారికి – పంచుడని కోర
తృప్తి మీరగా - ధనములు పంచిరి

84. స్వర్ణ గోరత్న - ధనరాసులను
ద్విజావళి కెల్ల - పంచె దశరథుడు
కడు పేదయగు - బ్రాహ్మణోత్తముడు
దశరథుని గని - యాచించినాడు
చివరకు మిగిలిన - కర కంకణమును
ద్విజున కొసగెను - దశరథ భూపతి
వేదోక్తమగు - ఆశీస్సులతో
జయజయ ధ్వనులు - నింగిని తాకెను

85. దశరథు డంతట - పులకితుడాయెను
ఆనందాశ్రులు - రాల్చెను జలజల
నా పాపముల - పరిహారార్థము
అశ్వమేధమును – జరిపించితిరి
వంశవృద్ధి గా - వించు సుతులను
పొందుట కొరకు - క్రతువేదయినా
ఇకపై సలిపి – కృతార్థు జేయుడని
కడు వినయముగా - పలికె దశరథుడు

86. అటు లర్థించిన – దశరథుని గని
ఋత్విజులందరు – సంతస మొంది
ఋష్యశృంగుని - అనతియమున
పుత్రకామేష్టి - క్రతువును జేసిన
విమల ధర్ములు - శాశ్వత కీర్తులు
నలువురు కొమరుల - బడయగలవని
ఋష్యశృంగుడు - ఆసీస్సులు నిడ
దశరథుని మది - పొంగి పొరలెను

(14 వ సర్గ సంపూర్ణం)

15 వ సర్గ

దశరథుడు పుత్రకామేష్టి యాగము జేయుట

87. హోమమంత్ర మ - ధర్వణోక్తముగ
నిర్వహించుట - మొదలిడి నంతనె
అష్టదిక్కుల - అధిపతులందరు
బ్రహ్మాదులు బ్ర - హ్మర్షి పుంగవులు
తమకు చెందెడి - హవిర్భాగముల
గైకొని సంతృ - ప్తిని బొందిరి
ఆట కేతెంచిన - నలుపను గాంచి
సురలు దెల్పిరి - తమ ఆపదలను

88. రావణాసురుడు – రాక్షస రాజు
వరములచే కడు - బల గర్వితుడై
లోకములను - బాధించుచుండెను
అష్టదిక్కుల - నాయకు లందర
వారి నెలవుల - పారద్రోలెను
యజ్ఞ యాగములు - భగ్నము జేయుచు
జనులందరు - కడు భీతి జెందగా
పృథివియందు కడు - కంటకుడాయెను

బ్రహ్మ దేవతలతో ఈ విధి పలికెను

89. వర గర్వంబున - దిక్పాలకులను
తన బానిసలుగ - జేసె రావణుడు
వానికి భయపడి - సంద్రుడు పొంగడు
పవనుడు భీతిలి - విసురుగ వీచడు
లోక బాంధవుడు - వేడిమి జూపడు
నుడు కాంతుడు - తన కాంతి జూపడు
దేవరాజు చిం - తాలస చిత్తుడై
తిరుగుచున్నాడు - దైత్యుని ధాటికి

90. లంకానాథుని - ప్రేరణచేత
బలోపేతులగు - రక్కసు లందరు
కామరూపములు - దాల్చినవారై
వివిధ బాధల - మము గురిజేయగ
ధృతిచెడి మేము - తిరుగుచుంటిమి
సకలకార్యములు - మాంద్యముదాల్చెను
అని సురలందరు - సలువ నడిగిరి
లంకానాథుని - వధకు నుపాయము

బ్రహ్మ దేవతలకు రావణు జంప నుపాయము జెప్పుట

91. రావణాసురుడు - దీక్షను బూని
కడు వత్సరములు - తప మొనరించెను

వాని తపమునకు - నే మెచ్చితిని
యక్ష గంధర్వ - కిన్నెరాదుల

ఘన విద్యాధర - సిద్ధసాధ్యుల
వలన మరణము - లేని వరమందె

నర వానరులు - అల్పులని తలచి
వారిని విడచెను - బల గర్వమున

92. కాన రావణుడు - అంత మొందును
నర వానరుల - హస్తమందున

అనెడి రహస్యము - బ్రహ్మ నుడువగా
సుర లందరును - సంతస మొందిరి

ఆ సమయాన - ప్రత్యక్షమాయెను
శంఖచక్ర గ - దాయుధ ధరుడు

వక్ష స్థలమున - కౌస్తుభమ్ముతొ
దివ్యతేజుడు - రమావల్లభుడు

93. కాంచన చేలము - కడు మెరయంగ
సుమమాలలను - దాల్చి రమాపతి

బ్రహ్మచెంత ఆ - సీనుడాయెను
సురలు మునులును - శ్రీహరి జేరి

ఋషిగణముల హిం - సించు చుండెనని
దిక్పాలుర ద్వే - షించు చుండెనని

అంజలి ఘటించి - స్తోత్రము జేసి
రక్షణ వేడిరి - రమానాథుని

(15 వ వర్ణ పంపూర్ణం)

16వ సర్గ

94. నీరజనాభ - రమావల్లభా
అయోధ్యాధిపతి - దశరథరాజు
తనయుల కొరకై - పుత్రికామేష్టి
జన్నమిపు డి - పుడె ఆర-భించెను
అతనికి గలరు - మువ్వురు సతులు
కౌసల్య సుమిత్ర - కైకేయాదులు
నరుని రూపు గొని - వారి గర్భముల
అవతరింపుమని - వేడిరి సురలు

శ్రీ మ హా వి ష్ణు వు దే వ త ల కు అ భ య మి చ్చు ట

---

95. అటుల వేడెడి - సురలను గాంచి
భయమొందకుడు - శుభమగు మీకు
మీ కోరికను దీ - ర్చు నెపమ్మున
దశరథునకు నే - నలుగురు సుతులుగ
అవతరింతు ఈ - ధరణి యందున
పాపుడైనట్టి - రావణాసురుని
పుత్రుల, పౌత్రుల - బంధు మిత్రుల
దెగటార్తును నే - ఘోర రణమున

96. అటు పిమ్మట ఈ - ధరణి యందున
ధర్మ రక్షణ - జేయుట కొరకు
పదకొండువేల - యుబ్దములేలి
రామరాజ్యము - స్థాపించిన పిమ్మట
రమ్యగతిని నే - తిరిగి వత్తును
వైకుంఠమును - జేరుకొందునని
అనిమిషులకు తా - నభయమొసంగి
అంతర్ధానము - బొందె రమాపతి

దివ్య పురుషుడు పాయస పాత్ర తో
అగ్ని గుండము నుండి బయలు వెడలుట

---

97. అరుణ కాంతులతో - దేహము మెరయ
శిఖి ప్రభలచే - కాంతులు నిండిన
మహాబలుడు సు - లక్షణతేజుడు
మహాశూరుడు మహాతేజుడు
మహా నగమును - బోలినవాడు
దివ్య పురుషుడు - పాయస పాత్రితొ
అగ్ని గుండమున - బయటకు వచ్చి
దశరథేశునకు - దర్శనమిచ్చెను

98. ప్రజాపతి ఈ – దివ్య పాయసము
నీకు నీయగా – నన్ను బంపెను
పాయసాన్నమును – మువ్వురు సతులకు
నీ కోన రీతిని – పంచి ఇమ్మనెను
నీవు సుపుత్రుల – బడయుగలవని
రఘువంశము వ – ర్ధిల్ల గలదని
హేమమయమగు – పాయస పాత్రను
దశరథున కిచ్చె – దివ్య పురుషుడు

99. యజ్ఞ పురుషునకు – అంజలి ఘటించి
పాయస పాత్రను – జేకొని సంతనె
దివ్య పురుష డ – దృశ్యుడాయెను
ధన హీనునకు – ధనము లభించిన
పగిది దశరథుడు – సంతస మొందెను
పాయస తలశము – శిరమున నిడుకొని
మువ్వుర సతులను – గూడి సరేంద్రుడు
నిజ ధామమునకు – అరిగె నప్పుడు

100. ముప్పురు సతులను - ప్రేమగ పిలచి
దివ్య పాయసము - కడు ముదంబున

కౌసల్యకు నిడె - సగ భాగమును
శేష పాయసము - సగము సుమిత్రకు

మిగిలిన సగమున - ఆర్ధ భాగమును
చిన్న భార్య కై - కేయికి నొసగెను

అందు మిగిలిన - భాగమంతయు
సుమిత్ర కొసగె - దశరథు డంతట

101. యాగవిధిని సం - ప్రీతిగ జేసి
యాగమునకు అరు - దెంచిన వారిని

ప్రీతిగ బంపెను - వారి నెలవులకు
తనకు అల్లుడగు - ఋష్యశృ-గుని

కడురీతిని స – త్కారము జేసి
బహుమానములు - మెండుగ నీయగ

శాంతాదేవితొ – ఋష్యశృంగుడు
అరిగె నప్పుడు - అంగదేశమున

102. గరుడ గంధర్వ - కిన్నెరాదులు
యక్షులు నాగులు - దిక్పాలురును
సంత ముందిరి - దశరథుని గని
గురువులు మంత్రులు - తన పరివారము

వెంట నడువగా - దశరథ రాజు
ఆనందముతో - అయోధ్య జేరెను

దివ్య పాయసము - గ్రోలిన రాణులు
నవ్య కాంతులతో - గర్భము దాల్చిరి
103. గర్భము దాల్చిన - సతులను గాంచి
దశరథరాజు - కడు మోదముతో

ధర్మపత్నులను - క్షణము విడువక
తాంకరాజిని – నిరంతరంబు

వీడనివాడగు - నుడురాజు వలె
ఉత్తేజమున - దీప్తియందునా

సురరాజగు ఆ – ఇంద్రుని వోలె
ప్రకాశించెను – అయోధ్యాధిపతి

(16 వ సర్గ సంపూర్ణం)

17వ సర్గ

బ్రహ్మ వానర వీరులను సృజింపవలయునని దేవతలకు దెలుపుట

104. నారాయణుడు - నరుడై జనించు
ధరణీతలమును - కాపాడుటకై
కడు బలశాలుర - నీతిమంతుల
శౌర్యవంతుల - రణోత్సాహుల
వాయువేగుల - విష్ణు సమానుల
విభుని కార్యము - దీర్చు నెపమ్మున
వానర వీరుల - సృజియింపుమని
సురలందరకు - నలువ జెప్పెను

105. పనజభవుండు - అటుల దెలుపగ
దేవగణంబులు - సమ్మతి జూపి
వనచర కాంతల - సుర విలాసినుల
కిన్నెరాంగనల - నాగనారుల
యక్ష కింపురుష - కాంతల యోనుల
ప్రభవ మొప్పగ - సృష్టి జేయగా
సంచరించె వన - పర్వత కాసన
భూములందు ఆ - సుర లందరును

106. బ్రహ్మ సృష్టించె – జాంబవంతుని
సురపతి అంశను – వాలి జనించె
దినకరునకు సు – గ్రీవుడు బుట్టెను
అగ్ని హోత్రుస్సకు – నీలుడుదయించె
వాయుదేవునకు – మారుతి కలిగె
వరుణునకు సు – షేణుడు బుట్టె
విశ్వకర్మకు – నలుడుదయించె
దేవగురునకు – తారుడు పుట్టె

107. యక్షునకు కల్గె – గంధమాధనుడు
పర్జన్యునకు – శరభుడు పుట్టె
అశ్వనీ దేవతలు – తపు అంశము
మైందుని ద్వివిదుని – సృష్టి జేసిరి
ఈ విధంబుగా – వేనకు వేల
వానర వీరులు – ధర జనియించి
కొండ కోనల – తిరుగాడుచును
రాముని రాకకు – వేచియుండిరి

108. మహా నగములనీ - పద ఘట్టనలచె
నుగ్గు గావించు - వజ్ర శరీరులు
ఘన భూరుహములు - కూకటి వ్రేళ్ళతో
పెకలించగల - భుజబలతేజులు
నఖముల కోరల - మృగరాజువైన
చీల్చి చంపగల - వానరయోధులు
ఇందర్శిసుతుని తమ - పేలికగా గొని
నెలకొని యుంటిరి - గహన భూముల

(17 వ సర్గ సంపూర్ణం)

18 వ సర్గ

109. కమలనాభుని - గర్భకోశమున
దాల్చి యున్నట్టి - దశరథ సతులు
మందగమనులై - నడచు చుండిరి
ముఖ పద్మములు - కళలతో నిండెను
నిట్టూర్పులంత - అధికమాయెను
స్వరములంత మం - దముగ పలికెను
దేహకాంతులు - దీప్తి చెందెను
శుభ లక్షణములు - అన్నియు నేర్పడె

110. నవమాసములు - నిండిన పిమ్మట
చైత్ర శుద్ధ నవ - మి తిథియందున
బుధవారము - పునర్వసు తారన
పంచ గ్రహములు - ఉచ్చలొనుండ
తారాసతి పతి - గురునితొ నుండ
కర్కాటక లగ్న - మున జనించెను
శ్రీహరికి అర్ధాం - శ సంభవుడు
కౌసల్యకు రాము - డను సుపుత్రుడు

111. మరసటి దినమున - పుష్యమి తారన
సుక్లేమత మగు - మీన లగ్నమున

శ్రీహరికష్టపు - భాగమై వరలు
నిర్మల చరితుని - సద్గుణవంతుని

బుద్ధిమంతుని – సత్యసంధుని
కైకేయి కనె – భరత కుమారుని

రాముని బోలు - శ్యామ శరీరుడు
అనుజులందునా - రెండవవాడు

112. "ఆ మునినాడు ఆ - శ్లేష తారలో
మధ్యాహ్నంబు - సమయ మందున

కర్కాటక ల - గ్న మందున
సుమిత్రి కనెను - పుత్రిద్వయంబును

లక్ష్మణ శత్రుఘ్ను - లనెడి వారను
నారాయణ శే - షాంశ సంభవులు

సర్వ సులక్షణ - లక్షిత జాతులు
తేజోమూర్తులు - మహానుభావులు"

113. రామలక్ష్మణ – భరత శత్రుఘ్నులు
పృథివియందు జని - యించి నంతనే
సుర దుందుభులు - మారుమ్రోగెను
సుమ వర్షమ్ములు - మెండుగ కురిసెను

అచ్చరలంతట - నాట్యము లాడగ
గంధర్వాదులు - గానము జేసిరి

అమరుల కంత - భయము తీరెను
దైతేయులు కడు - తల్లడిల్లిరి

114. ఆయోధ్యపురిని - కడు ఆందముగా
పలుపలు విధముల - అలంకరించిరి

నట గాయకులు - నర్తకీమణులు
ఆట పాటల – తేలియాడిరి

కనుల పండువుగ - రాజమార్గములు
కిటకిటలాడెను - జన సమూహముతో

మంగళకరమగు - జయ నినాదములు
అంబర వీధిని – అధిగమించెను

115. త్రయోదశి దినమున - రాకొమరులకు
నామకరణమును – జేసె వసిష్టుడు

అగ్రతనయునకు - శ్రీరాముడని
ద్వితీయ సుతునకు - భరతుండనియు

తృతీయ సుతునకు - లక్ష్మణుండనియు
చతుర్థ సుతునకు - శత్రుఘ్నుండని

నలుగురు పుత్రుల - నడుమ దశరథుడు
నలువ వలె అల - రారె నప్పుడు

116. రాములక్ష్మణులు - భరత శత్రుఘ్నులు
శుక్లపక్షపు - నుడురాజు వలె

తేజోగరిమను వృద్ధి చెందిరి
పదునొకొండవ - వత్సరంబున

ఉపనయనములు - గావించె నరపతి
సకలాస్త్ర శస్త్ర - వేద విద్యలు

అన్నియు అరసిరి - అరితేరిరి
భువన మోహనులు - దశరథ సుతులు

117. ముని వసిష్ఠుని - రావించుకొని
మంచి ముహూర్తము - నిర్ణయింపుడు
నలుగురు సుతుల - వివాహముజేయ
నిశ్చయించితిని - నా మనమందున
ఈ ధరయందున - గుణవర్థితులు
కడు సుందరులగు – కణ్యామణుల
వివరమ్ములనిక - స్వీకరించుడని
ముని వసిష్ఠుని - గోరె దశరథుడు

118. ఆ సమయంబున - ఘనతేజుడగు
గాధి తనయుడు - అట కేతెంచి
నగరు వాకిట - రక్షక భటులతో
విశ్వామిత్రుడు - అరుదెంచెనని
దశరథేశునకు - విన్నవింపుడనె
అది తెలిసిన వశు - ధా ధిపుడంతట
గురు వశిష్ఠుని - తోడ్కొని పోయి
గాధేయునకు - వందనము లిడె

121 ఏకోరికపై - ఇటకువచ్చిరి
సందియమొందక - నాకు దెలిపిన
తమఆనతి శిర - సావహించి నే
ఎంతటి కార్యము - నైన జేతునని
ముకుళితకరుడై - నరపతి పలుక
కార్యార్థిగ నే - నిటకువచ్చితిని
నాకోరిక మన్నిం - తువునీవని
మనమునందు నే-తలచుచుంటిని

18వ సర్గ సంపూర్ణం
19వ సర్గ
విశ్వామిత్రుడు యాగసంరక్షణ కొరకు
రాముని బంపుమని దశరథుని కోరుట

122 నేనొక క్రతువు - జేయదలంచి
దీక్షబూనితిని - ఎన్నోసారులు
కామరూపులు - కడువంచకులు
తాటకిసుతులు మా - రీచ
సుభాహులు
యాగము భంగము - జేయుటకొరకు
రక్తమాంసములు - జిమ్ముచుంటిరి
రాక్షసకృత్యము - లెన్నోసలుపుచు
ఋషులందర హిం - సించు
చుంటిరి

123 రావణుండను - రాక్షసరాజు
పంపగవచ్చిరి - రాక్షసధ్వయము

కినుకవహించి - శపించగలాడను
దీక్షబూనుటచె - బ్రతికిపోతిరి

దనుజులగూల్చి - యాగరక్షణము
గావించెడి వీ - రాధివీరుడు

ఇటనున్నాడని - తెలుసుకొంటిని
నీఅనతిని - గొనిపోదలచితి

124 నీతనయుడు సు - గుణాభిరాముడు
అవక్రపరాక్రమ - విక్రమశాలి

రామచంద్రుడు - తనయుడునీకు
అమరాధిపతి - తుల్యుడునాకు

యాగరక్షణ - గావించుటకై
శ్రీరఘురాముని - నాతోబంపుము

పుత్రప్రేమతో - వెనుకాడకుము
బాస చేసితివి - మరువబోకుము

125 రామచంద్రుని - క్షేమముజూచెద
తపోబలముచే - నేనార్జించిన

విద్యలన్ని శ్రీ - రాముని కొసగెద
రక్కసిమూకల మట్టుబెట్టుటకు

ముల్లోకములా - కీర్తిగడించి
నీయశస్సు నలు - దిక్కులచాటును

నీకుశుభములు - సమకూర్చెదను
దారుణపీడలకు - శాంతినిత్తును

126. "శ్రీ రఘురాముడు - బాలుడు నీకు
ధీరుడు మాకు - జగదభి రాముడు

శ్రీరాముడు నా - రాయణ తేజుడు
అతని తేజము - గాంచి నంతనే

దుష్ట రాక్షసులు - బెదరి పారును
రామ బాణము - తిరుగు లేనిది

అసురుల గూల్చుట - కదియె చాలు
బాసచేతు నా - మాటలు నమ్ము"

127. "కాదని తలచిన - ముని వసిష్టుని
మునికోవిదులను – మంత్రివర్యులను

సంప్రదింపుము - సమ్మతి తోడ
అటు పిమ్మట శ్రీ - రాముని బంపుము

యాగము జేయు - పది దినములును
రాముడు రక్షణ - జేసిన చాలును

అని పలికిన ఆ - గాధేయుని గని
దశరథేశుడు - ఇటుల పలికెను"

(19 వ సర్గ సంపూర్ణం)

20 వ సర్గ

దశరథుడు రాముని విశ్వామిత్రునితో బంపుటకు నిరాకరించుట

---

128. ముని పలుకులు విని - దశరథు డంతట
శోక సంద్రమున మునిగినవాడై
ఖడ్గ ఖండిత – మహా నగమువలె
వసుధపైన తా - కూలె నప్పుడు
రాముని విడచి - నే మనజాలను
రామచంద్రుడే – సర్వము నాకని
హీన స్వరమున - దశరథ రాజు
గాధేయునకు - విన్నవించెను

129. రాముడు బాలుడు - రాజీవనేత్రుడు
పదహారేండ్లు - నిండనివాడు
యుద్ధ నిపుణత - నెరుగనివాడు
కామరూపులు కడు - వంచకులగు
అసురులతో పో - రాడగ లేడు
అందువలన నే - యాగ రక్షణకు
రామచంద్రుని - పంపగ లేనని
దశరథు డనెను - గాధేయుని గని

130. తనయులు లేరని - తపన జెందితిని
తనయులు పుట్టగ - సంతసించితిని
తనయుల తోడ - తనివి తీరగా
కాలము గడపెడి - సమయమందున

ఘోర రక్కసుల - తుద ముట్టింపగ
రఘురాముని మీ - వెంట బంపుటకు

కడువేదన నే - పొందుచుంటినని
దశరథు డనెను - గాధేయుని గని

131. ఓ మునివర్యా – మీ కృపవలన
ఘన బలయుతమగు - సైన్యము గలదు

రాముని మీరు - గొని పోదలచిన
రథ గజ తురగ - పదాతి దళముల

కడు దక్షులగు - దండనాథులతో
ధనుర్ధారివై - వెంట వచ్చెదను

అసుర నాశనము - గావించెదను
మీ యాగమును - నే గాచెదననె

దశరథునిపై విశ్వామిత్రుడలుగుట

132. నరనాథుండు - అటుల పలుకగా
ప్రళయ కాలపు - రుద్రుని వోలె
అగ్ని కణములే - కన్నుల రాలగ
నా కోరిక మన్నిం - చెద నంటివి
ఏ కార్యమైన – జేతునంటివి
ఇపుడీ తీరున - మాటను దప్పి
రఘు వంశమునకు - మాట దెస్తివని
దశరథు గాంచి - పలికె బ్రహ్మర్షి

(20వ సర్గ సంపూర్ణం)

21 వ సర్గ

విశ్వామిత్రునితో రాముని యాగరక్షణకు బంపమని
వసిష్టుడు దశరథునితో చెప్పుట

---

133. నయనాగ్నులు కురి - పించుచు పౌని
రయమున పోవుట – కుద్యమించగా
కులగురువైన వసి - ష్ట మహాముని
విశ్వామిత్రుని - శాంతుని జేసి
దశరథ రాజా – యోచింపకుమా
రాముని బంపుము - కౌసికుతోడా
మునివరు కోర్కెను - దీర్చెద నంటివి
వెనుకకు బోవుట - ధర్మము కాదు

134. రాజ వంశమున - బుట్టినవాడు
బ్రహ్మర్షిగ తా - నెదిగినవాడు
ఘన తపంబున - శివుని మెప్పించి
అస్త్ర సంతతులు - అందినవాడు
మంత్ర తంత్రముల - మహిమాన్వితుడు
యక్ష కిన్నెర – కింపురుషాదులు
ఎరుగరాని మ - హాస్త్ర సంపద
తన కైవల్యము - జేసికొనినాడు

135. అట్టి ధీరుడు - విశ్వామిత్రుడు
రామచంద్రుని - కంటిపాప వలె
కాచుకొందుడు - క్రతు సమయంబున
మనమున నీవు - శంకను విడచి
శ్రీ రఘురాముని - తేజోమయుని
గాధేయునితో - ఆనందముగా
యాగరక్షణకు - బంపుము నీవని
దశరథుని గని - పలికె వసిష్టుడు

136. మను వంశంబున - పుట్టినవాడవు
ఈ జగతిని పే - రొందినవాడవు
ప్రజలందరిని - కన్నబిడ్డలటు
పాలించెడి కడు - ధర్మమూర్తివి
సర్వ ధర్మములు - తెలిసినవాడవు
ధీమంతుడవు – సత్యసంధుడవు
నీవెరుగని ర - హస్యము గలదు
అది చెప్పెదను - ఆలకింపుము

137. రావుని జనన - విశేషము తెలిసి
గాధేయుడు తన - శక్తులన్నియు

రామచంద్రునికి - ఇవ్వదలంచి
యాగరక్షణ - అను నెపమ్మున

రఘురావుని తన - వెంట పంపమనె
అసురు లందరిని — తన కోపాగ్నిచే

క్షణము నందున - భస్మము జేసి
కాలుని పురికి - పంపగలవాడు

(21 వ సర్గ సంపూర్ణం)

22 వ సర్గ

దశరథుడు రామలక్ష్మణులను విశ్వామిత్రునితో బంపుట కంగీకరించుట

---

138. గురు వసిష్ఠుని – మాటలు వినిన
దశరథ రాజు - సూతుని కనుగొని
రామ లక్ష్మణుల - శీఘ్రమె రమ్మని
కబురంపెను కడు - సంతసమ్మున
కంజ దళాక్షుడు – రామచంద్రుడు
లక్ష్మణు తోడా - సభకు జేరగా
ప్రేమతొ వారిని - కౌగిలించుకొని
శిరముల మూర్కొని - ముద్దాడుకొని

139. తపోధనుడగు – విశ్వామిత్రుడు
నిను తన వెంట – గొని పోవచ్చెను
నీ అనుజన్ముడు - లక్ష్మణు తోడ
నీవరుగుము ముని - కౌసికు తోడ
యాగరక్షణ గా - వింపుడు మీరు
కౌసికు నానతి - శిరము వహింపుడు
అని దశరథుడు - కడు సంప్రీతిని
గాధేయునకు – అప్పగించెను

140. ముగ్గురమ్మలకు - మ్రొక్కులు ఇడిరి
దశరథేశునకు - ప్రణమిల్లితిరి

వసిష్టాది ముని - ముఖ్యులు మంత్రులు
పురోహితులును - బంధు జనమ్ములు

మంగళకరమగు - దీవెనలిడగా
దేవదుందుభులు - దద్దరిల్లగా

గాధి తనయుని - ఆశీస్సులు గొని
దాశరథీశులు - వెంట నడచిరి

141. ముని కౌశికుడు - ముందు నడువగా
ధనుర్బాణములు - కరముల దాల్చి

అనుజ లక్ష్మణుడు - అనుసరించగా
మణిగణభూషణ - కాంతులన్నియు

దశదిశలా వ్యా - పించు చుండగా
పౌర జనంబులు - జూచుచుండగ

మగువలంత - కుసుమములు జల్లగ
వెడలె నంత - కోదండపాణి

142. సరయూ నదికి - దక్షిణ భాగము
జేరినంతనే - విశ్వామిత్రుడు
ఈ నది నీరము - కడు నిర్మలము
ఆచమనము గా - వించి వచ్చిన
బల అతిబల - మంత్ర విద్యలను
నీ కుపదేశము - గావించెద నేనని
ముని కౌశికుడు - మృదు మధురమ్ముగ
రామచంద్రుని - గాంచి పలికెను

143. రామచంద్రుడు - శుచియై రాగ
బల అతిబల మహా - మంత్రములు
ఉపదేశించెను - రామభద్రునకు
బల అతిబల - మంత్ర రాజములు
నలువ చేత - సృజియింపబడినవి
వానినుండి నా - కొసగ బడినవి
నా తపస్సులు - కొనసాగినవని
విశ్వామిత్రుడు - తెలిపె రామునికి

23 వ సర్గ

విశ్వామిత్రుడు శ్రీరాముని మేలుకొలుపుట

146. కౌసల్య తనయ - ఓ శ్రీరామా
ఉదయాద్రిని ఉ - దయభానుడు వచ్చు
వేళాయెనయా – శీఘ్రమె లెమ్ము
కాల కృత్యములు - ఆచరింపుము
అని గాధేయుడు - మేలుకొలుపగా
రామ లక్ష్మణులు - నిదుర మేల్కొని
స్నానాదులను - ముగియించుకొని
విశ్వామిత్రుని - అనుసరించిరి

147. జాహ్నవీ నది - సంగమ స్థానము
సరయూ వాహిని – అంతిమ స్థానము
సురుచిరమైన - వృక్ష సంతతుల
సుశోభితమై - కడు అలరారెడి
ఆశ్రమంబున - తపము జేసెడి
ఋషివర్యులను - గాంచి రాముడు
మనము నందు - కడు మెచ్చినవాడై
ఆశ్రమ విషయము - లడిగె కౌశికుని

148. మును ఫాలాక్షుడు - సతీ సమేతుడై
ఘోరతపము గా – వించె నిచ్చట
సుర గణంబులు - శివుని తపస్సు
భగ్నము జేయ - సంకల్పించి
పుష్పాయుధుని – నియోగించగా
మదనుడే త – పో భంగము చెంది
పరమేశుడు తన - ఫాల నేత్రమున
భస్మము జేసెను - మన్మధు నిచట

149. నాటినుండి ఇది - స్థాణ్వాశ్రమ మని
పేరు గాంచినది - ధరణి యందున
రామలక్ష్మణులు - మని గాధేయుడు
అరయుట తెలసి - ఆశ్రమవాసులు
అర్ఘ్య పాద్యముల - సత్కరించిరి
కామాశ్రమమున - నాటి రేతిరి
మని కౌశికుడు - కథలను జెప్పుచు
దశరథ తనయుల - నిదురబుచ్చెను

150. వేకువఝామున – వేదఘోషలు
వినికౌశికుడు - నిదురలేచెను

మునులు పంపిన - నావ యందున
గంగానదిని - దాటుచుండగా

ఘనమేఘములు ఘ - ర్జించెడు రీతిగ
కడు భీకరముగు - నినదము వినపడె

రాముడడిగె వి - శ్వామిత్రుని గని
ఆ వినిపించెడు - ధ్వని ఏమిటని

151. మును విధాత కై - లాస గిరిపైన
సరోవరము - సృష్టించె నచ్చట

ఆ కాసారము - పొంగి ప్రవహించి
సరయూనది యని - పేరొందినది

అయోధ్య పురి - అంటి పారుచు
తరంగ ధ్వనులతో - గంగ చేరెనన

రామలక్ష్మణులు - సంగమంబునకు
వందనములిడి - దాటిరి గంగను

(23 వ సర్గ సంపూర్ణం)

24 వ సర్గ

తాటక వృత్తాంతము

152. విశ్వామిత్రుడు - రామలక్ష్మణులు
గంగను దాటి - సాగుచుండగ
కడు దట్టముగు - భూరుహములతో
వ్యాఘ్ర సింహముల - గర్జనములతో
మత్త గజముల - ఘీంకారములతో
నిర్జన భూమిని - గనిస రాముడు
ఆ ప్రదేశము - నిర్జనమగుటకు
కారణమడిగెను - ముని కౌశికుని

153. ఉగ్రతపము వ - ల్లతాసురుడు జేయ
దేవరాజు భీ - తిల్లినవాడై
వృత్రాసురుని - వధించె ఇంద్రుడు
బ్రాహ్మణహత్యా పా - తకమున బడి
తన రూపు చెడి - కృంగి కృశించెను
గంగా స్నానము - చేయుట చేత
బ్రహ్మహత్యా పా - తకము తొలగి
సురనాథుడు నిజ - రూపము పొందెను

154. తన పాపములు - హరియింపగ జేసిన
భాగీరథి తటి - సీమలందున

మదల కరూశ రా - జ్యములు వెలయు
అమరాధిపతి - దీవించెను ప్రీతిగ

సిరి సంపదల - సుఖ శాంతులతో
రెండు రాజ్యములు - వర్ధిల్లె నిట

కాలక్రిమమున - రక్కసి తాటక
ఇరు రాజ్యములను - నాశము జేసెను

(24 వ సర్గ సంపూర్ణం)

25 వ సర్గ

155. సుకేతుండను - యక్ష ప్రజాపతి
నలువను గూర్చి – తపమొనరించెను

బ్రహ్మ వరమున - కడుసుందరి యగు
తనయను బడసి - తాటక పేరిడె

సుందుని కొసగి - పెండ్లి జేసెను
ఆ దంపతులకు - మారీచు డను

దుష్టాచారుడు – కడు నీచాత్ముడు
మహా బలుడగు - సుతుడు కలిగెను

156. ముని అగస్త్యుని - శాపము చేత
సుందుడు మడసి - యమపురి కేగెను

కోపముచెంది మా - రీచ తాటకులు
పగగొని అగస్త్యుపై - దాడి చేసెను

అసురులు కమ్మని - ముని శపించగా
భీకరమగు ఆ - కారము దాల్చి

నరుల భుజించుచు - మదల కరూశ
దేశములను ని - ర్జనము జేసెను

157. రక్కసి తాటక - అబల కాదది
వేయి ఏనుగుల - బలము కల్గినది
ఈ ప్రదేశమున - కడు యథేచ్ఛగా
వీర విహారము - జేయుచున్నది
కంటబడినచో - సంహరీంపుము
స్త్రీని వధించుట - పాపమనెంచకు
నీవు తప్ప ఈ - అసుర తాటకను
చంపువాడు ఈ - ధరణిన లేడు

158. దురితుల దునిమి – సాధు జనులను
రక్షించుట నర - పతుల ధర్మము
కావున రామా - క్రూర తాటకను
పంపుము నీవు కృ - తాంతు సీమకు
రాజధర్మము - విస్మరింపకుము
లోకమునకు - కళ్యాణ మొసగుము
అని గాధేయుడు - రఘు రామునకు
తాటక వధకు - బీజము నాటెను

(25 వ సర్గ సంపూర్ణం)

26వ సర్గ

రాముడు తాటక సంహారము జేయుట

159. మీ ఆనతి శిర – సావహింపుమను
జనకుని ఆజ్ఞను – నే పాలించెద
గో ద్విజాళికి - శుభములు గూర్చగ
దుష్టచారిణీ - ఘోరపాపి యగు
రక్కసి తాటక - తుద ముట్టించెద
మీకు ముదము – ఒనగూర్చెద నేనని
శ్రీ రఘురాముడు - నారి సారించ
గహన భూములు - ఘోషిల్లినవి

160. అడవియందు పెను - ధ్వనులను వినిన
రక్కసి తాటక - దిగ్భ్రాంతిని జెంది
మనమునందు కడు - భీతిల్లినదై
దశ దిశలన్నియు - పిక్కటిల్లగా
గర్జన జేయుచు - ధరణిని దట్టగ
ధరణి వణకి పెను - ధూళి చెలరేగె
ఆ రవంబులు - వినగ వచ్చెడి
దిశకు పరుగులిడె - సుడిగాలి వలె

161. అటు లేతెంచెడి – తాటకను గని
కనుమో లక్ష్మణ - వికట రూపిణి
ఈ తాటక ఒక - మగువ గావున
జంపకూడదను - భావము మెదలెను
దీని నాసికను - కర్ణ యుగ్మమును
క్షణమున ద్రుంచి - జవసత్వమ్ములు
తరుగునట్లుగా - నే జేసెదనని
శరము సంధించు - సమయమందునా

162. వికృత రూపిణి - నిశా విహారిణి
మంత్రి తంత్రములు - మాయలెరిగిన
దుష్ట రక్కసి - దుమారము లేపి
రాళ్ళవాన కురి - పించె తాటక
కొండంతగ తా - నెదిగి పోయెను
కారుమబ్బు వలె - క్రమ్మర వచ్చెను
అది గాంచిన ఆ - కౌశికు డంతట
రాముని తోడ - ఇటుల పలికెను

163. అసుర వనితను - అంతము జేయుట
తగదని మనమున - ఆలోచింపకు
సంధ్యా సమయము - దాటినంతనే
అసురుల బలము - రెట్టింపగును
తాటక నపుడు - దృంచుట కష్టమౌ
సంధ్యా సమయము - రాకుండగనే
అంతము జేయుము - అసుర వనితనని
తన ఆనతిగా - నుడివె రామునకు

164. గురునానతిని - శిరమున దాలిచి
మనమునందు సం - శయము విడనాడి
రాముడంతట - ఉగ్రరూపుడై
శర సంధానము - జేసి విడచెను
రాముడు విడచిన - సునుశిత శరము
క్రూర తాటక – హృదయము జీల్చెను
రక్కసి అరచుచు - ధరణిని గూలి
అసువులు బాసి - యమపురి కరిగెను

165. తాటకవధ గా - వించినంతనే
సురలు బుుషులు - కడు మోదమొందిరి

లోక రక్షణకు - దైత్యుల వధకు
భూవలయంబున - పుట్టె రాముడు

ఈతడె నీకు - నరియగు శిష్యుడు
నీవెరిగిన శ - స్త్రాస్త్ర విద్యలను

రఘురామునకు - విశదపరచుమని
అమరనాథుడు - అరిగె నాకము

(26వ సర్గ పంపూర్ణం)

27, 28 వ సర్గలు

166. తాటక వధను - గాంచి మునివరుడు
ముదమారగ శ్రీ - రామచంద్రుని

కౌగిట జేర్చి - శిరము ముద్దిడి
తాటక దునిమి - భువిని ధర్మము

నిలిపితి వీవు - ఓ రఘునందన
నేటికి నీవిక - విశ్రమింపుమీ

రేపటి దినమున - పయనమగుదము
మన ఆశ్రమము - చేరుట కనియె

167. రామలక్ష్మణ - విశ్వామిత్రులు
నాటిరేయి సుఖ - నిద్ర గడపిరి

వేకువ ఝామున - నిదుర లేచిరి
తాటక లేని - ఆ వనభూమిని

హాయిగ తోచెను - చైత్రిరథమను వేళ
మధుర వాక్కరణి - రాముని గాంచి

తగినవాడవని - మనమందున నెంచితి
దివ్యాస్త్రములు - నీకొసగెదననె

విశ్వామిత్రుడు దివ్యాస్త్రములను రాముని కొసగుట

168. గరుడ గంధర్వ - కింపురుషాదుల
యక్ష నిశాచర - సిద్ధసాధ్యుల
అమరుల నాగుల - మహిమోపేతుల
కయ్యము నందు - ఎదిరి జయించె
అస్త్ర శస్త్రముల - సర్వ విద్యలను
లోక రక్షణకు - నేనొసగెదనని
మంత్రి రాజములు - పఠనము జేయుచు
రాముని కరముల - ధారబోసెను

169. దండ చక్రమును - ధర్మ చక్రమును
కాల చక్రమును - విష్ణు చక్రమును
బ్రహ్మాస్త్రమును - ఇంద్రాస్త్రమును
ఐషికాస్త్రమును - వజ్రాస్త్రమును
వరుణాస్త్రమును - వరుణపాశమును
ధర్మపాశమును - కాలపాశమును
మొదలుగా గల - సకలాస్త్రములను
రామునకొసగెను - విశ్వామిత్రుడు

170. ఆగ్నేయాస్త్రము - వాయువ్యాస్త్రము
నారాయణుపై – నాకాస్త్రమును
బ్రహ్మ శిరాస్త్రము - శివశూలమును
క్రౌంచాస్త్రమును - హయశిరాస్త్రమును
ఆర్ద్రా శనిని – శుష్కా శనిని
మోదకి శిఖరి - గదాద్వయమును
మొదలుగా గల - దివ్యాస్త్ర సంపద
రాముని కొసగెను - ఆ గాధేయుడు

171. నందకమ్మును – మహా ఖడ్గమును
వైద్యాధరమను – దివ్యాస్త్రమును
దినకరాస్త్రమును - సోమాస్త్రమును
గాంధర్వంబను - మహాస్త్రమ్మును
కాపాళ ముసల – కంకణమ్ములను
మానవ ప్రశమన - ప్రస్వాపనలను
ఆదిగా గల - సర్వాస్త్రములను
ముని కౌశికుడు - రామున కొసగెను

172. అస్త్ర ప్రయోగ - మంత్రములన్నియు
ఉపసంహారము - జేయు మంత్రములు

విశ్వామిత్రుడు - రామున కొసగెను
మనసు మీరగా - ఆనందించెను

రామలక్ష్మణులు - గురువుతో సాగిరి
ఘోరారణ్యము - దాటి నడచిరి

మార్గమధ్యమున - ఆశ్రమంబు గని
దాని విశేషము - అడిగె రాముడు

(27, 28 సర్గలు సంపూర్ణం)

29 వ సర్గ

శ్రీ మహావిష్ణువు వామనావతారమును దాల్చుట

173. మును లక్ష్మీశుడు - యోగసిద్ధికై
వేనకు వేల – వత్సరంబులు
నియమ నిష్టలతో - ఘోర తపస్సు
ఆచరించిన - పుణ్యస్థలమిది
వామనరూపున – నారాయణుడు
వాసము జేసిన - పుణ్యాశ్రమమిది
ముని కశ్యపుడు - సిద్ధిని బొందిన
అతి పవిత్రమగు - పుణ్యవాటికిది

174. ప్రహ్లాదుని కు - మారుని కొమరుడు
బలి చక్రవర్తి - పేరిటివాడు
త్రిలోకములు జ - యించిన పిమ్మట
మహాయాగము - ప్రారంభించెను
వాని యాగము – ముగియక మునుపే
ఆ యాగమును - భంగ మొనర్చి
సురల గావుమని - దేవేంద్రాదులు
సిద్ధాశ్రమమున - విష్ణుని గోరిరి

175. ఆ సమయంబున - ముని కశ్యపుడు
ఉగ్రతపంబును - జేసె విష్ణుకై
శ్రీహరి మెచ్చి - ప్రత్యక్షమాయెను
సకల చరాచర - జగతి యంతయు

నీ తనువందున - గోచరించును
ఆది మధ్యాంత - రహితుడ వీవు

నీ చరణములే - నాకు శరణమని
కడు స్తుతియించెను - కశ్యపుడంతట

176. కశ్యప మునివర – నీ తపంబునకు
సంతసించి నే - వచ్చితి నిటకు
మనమునందున - ఏ కోరికపై
తపము చేసితివో - తెలియబరచుమన

కశ్యపుడంతట - కరములు మోడ్చి
నీ వరమునకు - అర్హుడనేని
మా దంపతులకు - నీవు తనయునిగ
జనియించుము - ఈ ధరణీయందున

177. కశ్యపు వరము - దీర్ఘ నెపమ్మున
అదితి గర్భమున - కుబ్జాకృతి గొని
వారికి జనించె - వామనమూర్తిగ
అడిగినవారికి – లేదనకుండా

దానములోసగెడు - బలికడ కేగి
అసుర నాయకా – నిను యాచించెద
మూడడుగుల నేల - దానమిమ్మని
అతి మధురముగా - వామనుడడిగె

178. వక్షము నందున - సిరిని నిల్పెడి
విష్ణుదేవుడే - సిగ్గును విడచి
తనను యాచింప - వచ్చుటను గని
వామను డడిగిన - మూడడుగుల నేల

ధారపో సెను - సంతసమ్మున
వామను డంతట - భువనములన్నియు
ఆక్రమించె రెం - డడుగుల తోడ
మూడవ అడుగున - బలిని బంధించె

179. వామనుడుండిన - సిద్ధాశ్రమమిది
నేనిపుడిందు వ - సింపుచుంటిని

సిద్ధిని బొందగ - దీక్ష వహించి
జన్నము చేయగ - నే దలచితిని

అని కౌశికుడు - దాశరథులతో
సిద్ధాశ్రమమున - ప్రవేశించగా

గాధి తనయుని - రామలక్ష్మణుల
ఆశ్రమవాసులు - సత్కరించిరి

(29 వ సర్గ పంపూర్ణం)

30 వ సర్గ

రామలక్ష్మణులు యాగముగాచి
మారీచసుబాహులను సంహరించుట

---

180. దీక్షగొనిన గా - ధేయుని కనుగొని
కడు వినయముగా - రాముడడిగెను
నిశాచరులు మా - రీచ సుభాహులు
ఏ సమయమ్మున - ఇటకు వత్తురన
ఆ మాటలు విని - విశ్వామిత్రుడు
ఈ దినము మొదలు - ఆరు రాత్రులు
మీరిరుపురును - సవనము గాచి
దుష్టదానవుల - తుది ముట్టింపుడు

181. వేదోక్తముగా - కౌశికు యాగము
ఆరంభించిరి – శుభ ముహూర్తాన
కోదండములు – కేల నిడుకొని
యాగ విదులను - గాచిరి వారు
ఆరవ దినమున – ప్రళయ ఘోషతో
గగనమంత మే - ఘా వృతమాయెను
పటు భీకరగతి - శిలావర్షమును
కురిపించిరి మా - రీచ సుభాహులు

182. రామలక్ష్మణులు – నిశి శరబంబుల
శిలా వర్షమును – ఆపిరంతటు

ఆటుపిమ్మట మా - రీచ సుబాహులు
కడు దారుణమగు - రుధిర వర్షమును

కురిపించిరీ ఆ - యజ్ఞ వేదికను
రామచంద్రుడు - మానవాస్త్రమును

మారీచునిపై – ప్రయోగించగా
సాగరమందున – మారీచుడు పడె

183. అంత సుబాహుడు - కడు రెచ్చుచును
రామలక్ష్మణుల – కొరకొర చూచుచు

అసుర గణముతో - మీదికి రాగ
రాముడంతట - ఆగ్నేయాస్త్రము

నారి సంధించి - గ్రక్కున విడువగ
గుండె పగిలి ఆ - సుబాహుడంతట

పక్షములు తెగిన - మహాగజముపలె
గిలగిలలాడుచు - అసువులు బాసెను

184. క్రతుభంగము గా - వించెడి దనుజుల
యమపురి కంపిన - రామునిగాంచి

ముని కౌశికు డా - నందము పొందెను
ఋత్విజులందరు - దీవెనలిడుచు
గురు కార్యమును - దీక్ష వహించి
యాగ భారమును – పూర్తి జేసితివి

ఈ ఆశ్రమమునకు - సిద్ధాశ్రమమని
నామము నీవల - సార్థకమాయెను

30 వ సర్గ సంపూర్ణం)

31 వ సర్గ

విశ్వామిత్రునితో రామలక్ష్మణులు మిథిలకేగుట

185 గురు కౌశికుని - పాదమ్ములకు
రామలక్ష్మణులు - వందనములిడి
ఓ గురువర్యా - మీ ఆనతిని
మే మిపు డిపురము - శిరము దాల్తుము
మిగిలిన కార్యము - శలవిచ్చినచో
మిమ్ము సంతుష్టుల - గావింతుమన
ఆ పలుకులు విని - ముని గామంతట
గాధేయునితో - ఇట్టుల పలికిరి

186. ఈ ధరయందున - కడు ధార్మికుడు
మిథిలానాథుడు - కడు సజ్జనుడు
జనకుని ఇంట - సురశైలము వలె
పరమేశ్వరుని - చాపమున్నది
దేవరాతుడను - మిథిలాధిపతి
పూర్వము జేసెను - మహాయాగము
అనిమిషులందరు - ఆనందించి
యాగఫలముగా - శివధను వొసగిరి

187. నాటినుండి ఈ - నాటివరకది
నిత్యపూజల - అలరుచున్నది

జనక మహీపతి - తన సుత సీతకు
స్వయంవరము ప్ర - కటించెనిప్పుడు

శివ చాపమును - ఎక్కు పెట్టగల
ధీమంతునకు - తన సుతనిచ్చి

పరిణయము జేయ - సంకల్పించి
వార్తసంపె దే - శాధిపతులకు

188. మహిమాన్వితమగు - శివుని చాపమును
ఎక్కు పెట్టగల - ధీరులు లేరు

సురగరుడోరగ - విద్యాధరులు
యక్ష కిన్నెర - కింపురుషాదులు

ప్రమేశుని ఆ - మహా చాపమును
ఎక్కు బెట్టగా – యతనము జేసి

పరిహాసముల - పాలుబడినారు
అని నుడివిరి ముని - వర్యులంతట

189. స్వయంవరమును - కనుల పండువగ
గాంచగ మేము – ఏగుచుంటిమి

మీరుగూడ మీ - శిష్యుల తోడ
మిథిలా నగరికి - రమ్మని పిలచిరి

వన దేవతలకు - వందనములిడి
ఆశ్రమమునకు ప్ర - దక్షిణలు సలిపి

రామలక్ష్మణుల - వెంట నిడుకొని
మిథిలానగరికి - పయనమాయెను

190. విశ్వామిత్రుడు - ఏగు సమయాన
వనమునందు గల - మృగ విహంగాది

గణములన్ని ముని - వెంట నడువగా
ప్రేమ మీరగా - వాటిని తాకి

మరలి పొమ్మని - ముని వారించె
ఆశ్రమమందలి - అగ్ని హోత్రమును

పరికరములను - ముసులు గైకొన
దాశరథులతో - కదలె కౌశికుడు

191. అంబుజ నేత్రుడు - అస్త శైలమున
గ్రుంకు సమయాన - చేరిరంతట
శోణనదీ తటి - తీరంబులను
పికములంతట - కిచకిచలాడుచు
గూడులు చేరగ - పయనమాయెను
వన్య మృగములు - వేటకు వెడలెను
చందుర్డు మెల్లగ - తొంగి చూచెను
యక్ష రాక్షసులు - సంచరించెను

192. రామలక్ష్మణులు – శోణ నదియందు
స్నాన సంధ్యాదులు - జేసిరంతట
తేజోమయుడగు - కౌశికు గాంచి
భక్తి మీరగా - వందనములిడి
కనులకు ఎంతో – విందు జేయుచు
కడుసుందరమై – అలరారెడి ఈ
పావనభూమి - ఎవ్వరిదోనని
రాముడడిగె వి - శ్వామిత్రుని గని

(31 వ సర్గ సంపూర్ణం)

32, 33, 34 వ సర్గలు

విశ్వామిత్రుడు రామునకు తన వంశక్రమము చెప్పుట

193. నా వంశమునకు – మూలపురుషుడు
కుశుడనువాడు – నలువ కుమారుడు
కడు ధార్మికుడు - కడు హితకరుడు
వినుతి గాంచెను - చతుర్ముఖునివలె
విదర్భ దేశపు – రాకుమారిని
పరిణయమాడెను – సంతసంబున
ధర్మజ్ఞులును - నీతిమంతులగు
నలుగురు సుతులను - కనె కుశుని సతి

194. ప్రథమ తనయునకు - కుశనాభుడని
ద్వితీయ సుతునకు - కుశాంబుడనియు
తృతీయ సుతునకు - వసువు అనియు
చతుర్థ సుతునకు - ధూర్తజుడనియు
నామకరణములు – జేసి మురిసెను
శుక్లపక్షపు – చంద్రుని వోలె
నలుగురు సుతులు - ఎదిగిన వెంటనె
వారిని గాంచి – కుశుడిట్లనెను

195. ధరణి యంతయు - నాల్గు భాగముల
విభజించి ఇక - పాలింపుడనె

తండ్రి యానతిని - శిరమున దాల్చి
కుశనాభుడు, కు - శాంబి నగరమును

కుశాంబుడు మ - హోదయ పురమును
ధూర్తబుడు ధర్మా - రణ్య పురమును

గిరివ్రజ పురమును - వసువు నిర్మించి
ధర్మగతిని పరి - పాలన జేసిరి

96 కుశనాభుండు ప్ర - మోచిని పెండ్లాడి
సద్గుణవంతులు - రూపవతులగు

నూర్వురు సుతలకు - జనవమించ్చెను
యౌవ్వనవతులగు - రాజకన్యలు

మృదులాంబరములు - ఇంపుగ దాల్చి
వీణియలను తమ - కరములు దాల్చి

గానముజేయుచు - నృత్యముజేయుచు
ఉద్యానమున - విహరించుచు జనె

197. మోహనాంగులను - గనిస అనలుడు
మన్మథవసుడై - ఇటుల పలికెను

యీ పలావణ్య - యువతుల్లారా
నే పవనుడ - సురలోకవాసుడ

పరిణయమాడగ - వచ్చితి నేను
నరులయందు య-వ్వనము చంచలము

నను పెనిమిటిగా – స్వీకరించిన
నరరూపు బాసి సు - రత్వము పొందుడి

198 ఆ పలుకులకు - లలన లిటులనె
జగతియందు గల - సర్వభూతములు

ఎల్లవేళలా - రక్షణ జేసెడి
మహాబలుడవు - ధర్మమూర్తివి

సత్యవాది సు - విశాల మనస్కుడు
కుశనాభునికి - సుతలము మేము

నియమము వీడి - అవమానించుట
నీకు పాడియా - ఓ ప్రభంజనా

190. మా జనకుని చు - లకనగ దలచకు
ఆతడే మాకు – దైవము గురువు

ఆతడు దెచ్చిన - ఏ వరుడైనా
నిశ్చయంబుగా - పెండ్లి యాడెదము

తపోబలముచే - నిను శపించెడి
శక్తి యున్నది - మాకందరకు

కోపమొందక - నిను వీడితిమి
చనుమిక నీవు - వచ్చిన దారినె

200. ఆ పలుకులు విని - క్రోధించి పవనుడు
పటుతరమైన - ప్రభంజనలచే

కన్యలందరను - కుబ్జుల జేసె
తనువులు అలసట - జెందిన కన్యలు

జలజల రాలెడి - ఆశ్రు నయనాల
జనకుని పదములు - భయమున బట్టి

జరిగినదంతయు - కడు వివరముగా
విశదపరచిరి - కుశనాథునకు

201. బహు యజ్ఞమ్ముల - పుణ్యఫలము ఆ
క్షమాగుణమునకు – సరికావనియు

ఆన్నిగుణములా - క్షమాగుణ మొకటె
విశ్వమందు చిర - కీర్తికి మూలము

అట్టి క్షమను మీ - రందరు జూపి
నా వంశమునకు - వన్నె తెచ్చిరని

క్రోశనాభుండు - కుమారులను గని
వదవగ వలదని - పలికె మృదువుగా

బ్రహ్మదత్తుని చరిత్ర

202. ముని పుంగవుడు - చూళి యనువాడు
ఘోరతపంబును - జేయుట గాంచి

సోమద యనెడి - పేరును బడసిన
ఊర్మిళ తనయ - అచ్చర కన్య

మునివరునెంతో - శ్రద్ధగ కొలిచెను
కొంతకాలమటు - గడచిన పిమ్మట

చూళిమునీంద్రుడు - తృప్తిని బొంది
కోరిక తెలుపగ - కోరె సోపుదను

203. భూరి తపోధన - చూళీ మునివర
నాకు భాగ్య మీ - నాటికి కలిగెను

బ్రహ్మచర్యమే - వ్రతముగా గొని
నీకు సపర్యలు - జేసితి స్వామి

బ్రహ్మ జ్ఞానా - వేశుడ వీవు
బ్రహ్మ విద్యా - భాసురుండవు

తపో మహిమచే - అనిందాత్ముడగు
తనయు నీయగా - వేడుచుంటనని

204. అట్టుల వేడిన - సోమదను గని
మునివరుడెంతో - సంతసమంది

తపో మహిమచే - సంకల్పించి
గుణశాలియగు - కుమారు నొసగెను

బ్రహ్మదత్తునిగ - పేరిడె సోమద
వజ్రాయుధుడు - అమరావతిని

ఏలెడు రీతిని - బ్రహ్మదత్తుడు
కాంపిల్యా పురి - ఏలె ప్రతిభతో

205. అటులలరారెడి – బ్రహ్మదత్తుని
కుశనాభుండు – తన తనయులను

పరిణయమాడగ - కోరినంతనే
కడు ముదంబున - బ్రహ్మదత్తుడు

వారందరినీ – పరిణయమాడగ
కుబ్జరూపములు – బాసి మగువలు

తొల్లిటి రూపున - ప్రకాశించిరి
పెనిమిటి జేరి - పరవశించిరి

206. పరిణయమాడిన - తన సుతలందరు
పెనిమిటి వెనుకే - వెడలిన పిమ్మట

పున్నామ నరకము - పోగొట్టుటకై
పుత్రుని కొరకు - కుశనాభుండు

యాగమొకటి - నిర్వర్తించగనే
తన పిత కుశుడు - అట ప్రత్యక్షమై

నీతో సరియగు - పుత్రుడు కలుగును
గాధియను పేర - వరలు నాతనె

207. జనకుడిడిన దీ - వెనల ఫలితముగ
కుశనాభునకు - జనించె సుసీలుడు
గాధిరాజుగా - పేరు బడసెను
గాధిరాజుకు - నే జనియించితి
కుశవంశంబున - నే బుట్టుటచే
కౌశికుడని న - న్నందరు పిలుతురు
అని మునీంద్రుడు - రామచంద్రునికి
తన వృత్తాంతము - తెల్పె ముదమున

గంగాదేవి చరిత్ర

208. మేరు గిరీంద్రుని - సుత మనోరమను
పరిణయమాడెను – హిమవంతుడు
వారికి కలిగె - కుమార్తెలిర్వురు
గంగ యమునలని - పేరున పెరిగిరి
యశోవంతులై - అలరారితిరి
అమరులంత హిమ - వంతుని జేరి
పావని గంగను - తమకర్పింపగ
పరిపరి విధముల - ప్రార్థన జేసిరి

209. దేవకార్యమును - దీర్చు నెపమ్మున
గంగనొసగె హిమ - వంతుడు ముదమున

గంగను గైకొని - నాకలోకము
ఏగిరి సురలు - కడు సంతసమున

నదీమ తల్లిగ - రూపును దాల్చి
నాకలోకమున – సురలందరనూ

ఎల్లవేళలా - బ్రోచుచుండెను
హిమవంతుని - సుత గంగామాత

210. పాలనేత్రుని - శూలాధరుని
పరమశివుని – తన పతిగానెంచి

హిమగిరి తనయ - ఉమాదేవి అట
ఉగ్రతపంబును - ఆచరించగా

హిమవంతుడు తన - సుత అభీష్టమును
నెరవేర్చగ మన - మందున దలచి

ప్రమదము మీరగ - శివ పార్వతులకు
పాణిగ్రహణము – జేసెనప్పుడు

211. అటుపిమ్మట ఆ – నీలకంఠుడు
ఉమాసతి గూడి – కడు శతాబ్దములు

రతీకేళిలో – తేలియాడగ
దేవతలందరు – భీతి జెందిరి

శివుడీగతిని – రతిని సలుపగా
శివతేజమ్ము – భరించెడి శక్తి

జవసత్వమ్ములు – ఎవరికున్నవని
తహతహలాడిరి – సురలందఱును

212. సుర సమూహాయము – శూలిని జేరి
పరము దయానిధి – శశిఖండధరా

నిగమాంతవేద్య – భువనవంద్యా
నీదు తేజము – భరించెడి శక్తి

సుర సంఘంబుల – ఎవరికి లేదు
కావున నీవు – సంగమము వీడి

లోకములను కా – పాడవలెనని
అనిమిషులంతట – కడు ఆర్థించిరి

213. అటుల వేడెడి - సురలను గాంచి
జగన్మంగళము - ఒనగూర్చగ నే
నా తేజమును - ఎందు విడువవలె
అని ఆడిగిన ఆ - శూలాయుధు గని
శంభు వీర్యము – దాల్చెడి శక్తి
ధాత్రికి కలదని - తెలిపినంతనే
తన తేజమును - ధరణిని పడగ
శివుడు విడచెను - సంతసంబున

పార్వతి దేవతలను శపించుట

214. పుడమిని జేరిన - శివుని తేజము
భూతలమంతయు – ఆక్రమించెను
దేవగణంబులు - భయభ్రాంతులై
అనలుని జేరి - ప్రార్థన జేసిరి
పవనుని సాయము - అనిలుడు గైకొని
శివతేజమున - ప్రవేశించగా
శివతేజమ్ము శ్వే - త నగమాయె
ఆ పావన పర్వత - ప్రాంతంబియే

215. కార్తికేయుని - జన్మస్థలమిది
సూర్యాగ్నుల స - మాన తేజమున
ఆ శరవణుడు - ప్రకాశించెను
సురలొనరించిన - అపకారమునకు

ఉమాదేవి కడు – కోపము జెంది
తనయుని గోరి – పతిని జేరెడి
సమయమందున – సుర సంఘంబులు
విఘ్నము జేసిరి – నా కోపిక గని

216. ఓ సురలారా - మీ సతులందరు
సంతతి లేక - కడు దుఃఖింతురు
ఓ వుడమీ నువు - బహురాజుల సతివై
సంతతి లేక – పరితపింతువని
గిరివర కన్య - శపించెనప్పుడని
ముని కౌశికుడు - పార్వతీదేవి
చరితమంతయు - రామచంద్రునికి
విన్నవించెను - మోదము గూర్చగ

(36 వ సర్గ సంపూర్ణం)

37వ సర్గ

కార్తికేయుని చరిత్ర

217. దివిజ బృందములు - నలువను జేరి
ఆతి వినయముగా - వందనములిడి
దైత్యులు జేసెడి - ఘోర కృత్యములు
సురలందరకు - కంటకమాయెను
దైత్యులందరను - దండించగల
సైనిక నాయకుని - మాకొసంగుమని
మరిమరి వేడిన - అనిమిషుల గని
బ్రహ్మదేవుడు - ఈ విధి పలికెను

218. గిరివర పుత్రి - శాప మమోఘము
కావున మీరు - తనయుల బడయరు
ఫాలలోచనుని - పవిత్ర తేజము
అనలునియందు - భాసిలుచుండెను
హిమవంతుని గా - రాల పట్టియగు
ఉమాదేవికి - చెందెడు తేజము
తోబుట్టువగు - గంగారమణి
దాల్చగ వచ్చును - భేదమరయక

219. కావున మీరు - రయమున వేగి
అగ్నిదేవుని - ప్రార్థించినచో

మీ కోరిక సఫ - లీ కృతమగునని
బ్రహ్మదేవుడు - పలికినంతనే

దేవతలందరు – రజతాచలమున
ఘనతర తేజుని - పావకుని గని

శైవమయినట్టి - భూరి తేజమును
దేవ హితార్థము - గంగ కొసగుమనె

220. అంత పావకుడు - గంగను జేరి
శివతేజము నా - యందు అమరెనని

దానిని గొని - గర్భంబున దాల్చిన
దివ్యతేజుడు కు - మారుడు కలుగును

అని పలికిన ఆ – అగ్నిదేవు గని
వనితారూపము - దాల్చెను గంగ

వైశ్వానరుడు - మోహన రూపియై
గంగయందు శివ - తేజము వదలెను

221. శివతేజము గ - ర్భమున దాల్చిన
గంగ దేహమున – మంటలు రేగెను

ఓ దేవముఖా - శంభుని తేజము
దాల్చగ లేనని - దీన వదనయై

గంగ యపుడు - అనలునికి జెప్పగ
ఘన హిమశైల – పాదమందున

హేమ రజతోజ్వల - శోభల దేలెడి
గర్భము విడువగ - అనలుడు దెల్పెను

222. శివతేజము హి - మశైల పాదమున
గంగ విడువగా – గిరి భాగములు

హేమాన్వితమై - తేజరిల్లెను
శరవణమందు - గంగ యొనర్చిన

గర్భస్రావమున - కొమరుడు గల్గెను
గర్భస్రావమున – జనియించుటచే

స్కందుడను పేర - ప్రసిద్ధుడాయెను
ముల్లోకములా - పూజితుడాయెను

223. సురలంతట కృ - త్తికల కోరెను
స్తన్యములీయ – ఆ కుమారునకు
ఆర్గురు కృత్తికల - స్తన్యములు గ్రోల
షణ్ముఖు డనుపేర - వరలె నాతడు
కృత్తిక లతనిని - పెంచుట చేత
కార్తికేయుడని - పేరును బడసెను
సురలందరు కు - మార స్వామిని
తమ సేనానిగ - స్వీకరించిరి

224. ఈ తీరున గంగ - స్వర్గలోకమున
దేవకార్యము సం - ప్రీతిగ జేసె
గంగా చరితము - షణ్ముఖు జననము
పుడమిని జనులు - భక్తితో వినిన
పుత్ర పౌత్రాభి - వృద్ధి కలుగునని
శరవణభవుడు - కార్తికేయుడు
సుర సేనాపతి - చల్లనిస్వామి
అని రామునితో - పలికె కౌశికుడు

(37 వ సర్గ సంపూర్ణం)

38 వ సర్గ

సగరుని చరిత్ర

225. పూర్వమయోధ్యను - ఏలిన నృపులలో
ధర్మము తప్పక - పాలన జేసి
సురుచిర కీర్తిని - పొందినవాడు
సగరాఖ్యుడనే - పేరిటివాడు
విదర్భదేశపు – రాకుమారియగు
కౌశినిని తాను - పరిణయమాడి
సంతతి లేమిచె - రెండవ భార్యగ
సాధ్వి సుమతిని - పెండ్లియాడెను

226. అటుపిమ్మట ఆ - సగరుడంతట
ఇరువురు సతులతొ - కడు సౌఖ్యముగా
భూతలమంతయు - ఏలె మోదముతో
తనయులు లేరను - చింతను బొంది
తపము జేయ - తన తారల గూడి
ప్రశ్రవణాద్రిని - జేరి సగరుడు
శత వర్షములు - తపము జేయగా
భృగు మహాముని - దర్శనమిచ్చెను

127. మీ తపంబునకు - నే మెచ్చితిని
నే వరమీయగ - సంకల్పించితి

అరువది వేల - సుతులొక భార్యకు
వేరొక సతికి - ఒకే కుమారుడు

మీ ఇర్వుర కే - దేది యిష్టమో
తెలియజేయుడని - మహర్షి అడుగగ

కౌశిని కోరెను - ఒక్క తనయుని
సుమతి వేడె సుతు - లరువది వేవుర

128. వారికి వరములు - ఒసగిన పిమ్మట
భృగు మహాముని - మాయమాయెను

సగరుని సతులు - గర్భము దాల్చిరి
కౌశిని కనెను - ఒక్క కుమారుని

అసమంజసుడని - వరలె నాతడు
సుమతికి వాసిగ - బుట్టె తుంబము

ఆ తుంబమటు - విరిచినంతనే
ఉద్భవించె సుతు - లరువది వేవురు

229. సమస్త జనులను - కడు పీడించుచు
కడు దుష్టునిగా - దురభ్యాసునిగ

విచ్చల విడిగా - సంచరించెడి
అసమంజసుని - పృథ్వీనాథుడు

రాజభ్రష్టునిగ - జేసె నాతని
అసమంజసునకి - కలిగెను సుతుడు

తేజోమయుడు - గుణగణశీలుడు
అంశుమంతుడని - వరలె నాతడు

(38 వ సర్గ సంపూర్ణం)

39, 40 వ సర్గలు

సగరుడశ్వమేధయాగమును జేయుట

230. వింధ్య హిమాచల - మధ్య భాగమున
ఆశ్వమేధమను – క్రతువును జేయ
సగరు డంతట - నిశ్చయించెను
మంగళప్రదమగు - సుముహూర్తమున
యవనాశ్వమును - విడచె సగరుడు
మహావీరుడగు - అంశుమంతుని
అశ్వరక్షణకు - వెంట వెడలుమని
సగరుడు కోరెను - ముదము మీరగ

231. దేశ దేశముల – తిరిగిన హయము
యజ్ఞ వేదికకు – మరలి వచ్చెను
దనుజాకృతిని - ఇంద్రుడు గైకొని
యజ్ఞాశ్వమును - అపహరించి జని
నాగ లోకమున – కపిలాశ్రమమున
వదలి అరిగె తా - నాకలోకము
ఋత్విజులంత - సగరుని గాంచి
యవనాశ్వమును - గొని తెమ్మనిరి

232. అరువది వేల – తన కుమారులకు
సగరు డంతట – అజ్ఞను ఇడెను
సగరులంత య - జ్ఞాశ్వము కనుగొన
భూతలమంతయు - వెదుకసాగిరి
అశ్వము జాడ - అరయకుంటచే
భూమి త్రివ్వి పా - తాళము జేరిరి
వాటికెదురైన - సర్వ ప్రాణులను
కడతేర్చుచు తా - ముందుకు సాగిరి

233. తూర్పుదిశను వా - రంతట గనిరి
విరూపాక్ష యను – దిగ్గజంబును
యామ్యదిశను - వారంతట గాంచిరి
మహాపద్మమను - భూగజంబును
పశ్చిమంబున - సౌమనమనెడి
గణుతికెక్కిన - కరిని గాంచిరి
ఉత్తరంబున - భద్రాఖ్య యను
శీతాచల శృం - గంబును బోలెడి
మహా దిగ్గజము – గాంచిరి సగరులు
భక్తిమీరగా – గజములన్నిటికి
వందనములిడి - ముందుకు సాగగ
ఆశ్రమ భూమిని - కనిరి సగరులు

234. తపోధనుడును - మహానుభావుడు
ఆఖండతేజుడు - నిర్మలాత్ముడగు
కపిల మహాముని - ఆశ్రమంబున
యజ్ఞాశ్వము గని - సగరకుమారులు
ఆ మునీశ్వరుడె – అపహరించెనని
వారి పనుపుల - అపోహపడిరి
ముసల ముద్గరా - ద్యాయుధములతో
దాడిచేసిరి ఆ - కపిలునిపై

235. యవనాశ్వమును - దొంగిలించితివి
పాతాళంబున - దాగియుంటివి
సగర మహీపతి - పుత్రుల మేము
సంహరించెదము - ఈ క్షణమందన
కపిలుడంత హుం - కారము జేసి
ఘోరవహ్ని - సృష్టించగనే
అరువది వేల - సగర కుమారులు
దగ్ధులైరి ఆ - మంటల యందున

(39, 40 వ సర్గలు సంపూర్ణం)

41 వ సర్గ

అంశమంతుడు తన పినతండ్రుల జాడకై ఏగుట

236. కాలమాగతిని - ఏగుచుండగా
సగరుడంతట - శోకతప్తుడై
తన కుమారుల - సంగతి కనుగొన
తన మనుమడగు - అంశుమంతు గని
నీ పినతండ్రులు - వెడలిన త్రోవనె
నీవరుగుము యవ - నాశ్వము కనుగొన
యాగభారమును - నీపై నుంచితి
అని పలికెను ఆ - సగర మహీపతి

237. పితామహుని ఆ - శీస్సు లందుకొని
తన పినతండ్రులు - వెడలిన బాటనే
అంశుమంతుడు - వెదకుచు పోయెను
మార్గమధ్యమున - మహాపద్మమును
దిగ్గజంబును - గాంచినంతనే
కడు నమ్రతతో - అంజలి ఘటించి
ఓ దిశాగజము - సగర పౌత్రుడను
అంశుమంతుడని - వరలువాడను

238. అరువది వేల - నా పినతండ్రులు
యవనాశ్వమును – వెదకుచు వచ్చిరి
వారీ జాడ నా - కెరుక పరచుమా
అని పలికెడి ఆ - అంశుమంతు గని

ఈ పూర్ణమున - ముందుకు బోయిన
యజ్ఞాశ్వమ్మును - గాంచెద వీవు
నీ పురమ్మునకు - గొనిపోయెదవు
యాగమంత సం - ప్రీతి జేతువనె

239. దిశాగజము కడ - దీవెనలంది
అంశుమంతుడు - ముందుకు ఏగెను
ఏగిఏగి తా - చేర గలిగెను
కపిల మహాముని - ఆశ్రమంబును

కపిల మహాముని - కోపాగ్నిని బడి
తన పినతండ్రులు - భస్మమైతిరని
అరసినంతనే - అంశుమంతుడు
మనమ్ము ద్రవించి - దుఃఖితుడాయెను

240. పినతండ్రులకు - తర్పణము లొదల
జలముల కొరకు - వెదకుచుండగా

ఆ సమయంబున - వినత తనూజుడు
గరుత్మంతుడు - అటకు వచ్చెను

ఆరువది వేల - భస్మరాసులపై
పావన గంగ - ప్రవహించినచో

సాగరులకు - సద్గతులు గల్గునని
గరుడుడు దెల్పెను - అంశుమంతు గని

241. ఖగపతేంద్రుడు - తెలిపినదంతయు
అంశుమంతుడు - శ్రద్ధగా విని

మఖాశ్వమ్మును - చేకొనిపోయి
తాత యాగము - సఫలము జేసి

ఆ సుపర్ణుడు - దెల్పినదంతయు
సగరునకంతయు - విశదపరచగా

తన కొమరుల దు - ర్గతిని తలచుకొని
సగర మహీపతి - దుఃఖితుడాయెను

(41 వ సర్గ సంపూర్ణం)

42 వ సర్గ

242. ముప్పదివేల – వత్సరంబులు
ధరణిని ఏలి - సగర మహీపతి

దివిజ ధామము – జేరిన విమ్మట
అంశుమంతుడు - రాజ్యమేలెను

అంశుమంతునకు - దిలీపుడనెడి
కడు ధర్మాత్ముడు - సుతుడు కలిగెను

గంగను ధరకు - తెచ్చుట కొరకు
రాజ్యభారము ది - లీపున కొసగెను

243. అంశుమంతుడు - అడవుల కేగి
ముప్పది రెండు - వేల ఏండ్లు

గంగకొరకు ఘన - తపమును జేసి
గొని తేలేక - అంశుమంతుడు

అంతిమ యాత్రను – జేసెను దివికి
అంశుమంతుని - అనంతరమున

సుతుడు దిలీపుడు - రాజ్యమేలెను
అతని కుమారుడు - భగీరథుండు

244. భవ్యగుణుడగు – భగీరథుని గని
రాజ్యభారమును - స్వీకరింపుమని
తన తాతలకు - పుణ్య కర్మలను
జేయగ తాను - సంకల్పించి
తాతలనెటుల త – రింప జేతునని
తీరని వ్యధతో - క్రుంగి కృశించి
దిలీపు డరిగె - దివిజ పురమునకు
భగీరథుడంతట - రాజ్యమేలెను

245. పరమ ధార్మికుడు - భగీరథుండు
కొంతకాలమటు - పాలన జేసి
సంతతి లేమిచె - రాజ్య భారమును
మంత్రివర్యులకు - అప్పగించెను
గంగను భువమికి - దెచ్చుట కొరకు
తనకు సంతతిని – గోరుట కొరకు
గోకర్ణమున పం - చాగ్నుల నడుమ
ధాతను గాంచగ - తపమొనరించెను

246. నలువ యపుడు - ప్రత్యక్షమాయెను
ఇక్ష్వాకులు ఇక - వర్ధిల్లిదెరని

వంశోద్ధారుని - పొందగలవని
పావని గంగను - గొని రాగలవని

గంగను ధరణి - భరించలేదని
గంగను దాల్చ్చి స - మర్థుడు శివుడని

పరమేశునికై - తపము చేయుమని
అభయమొసగి చనె - నలువ యప్పుడు

(42 వ సర్గ సంపూర్ణం)

43వ సర్గ

భగీరథుడు గంగకై తపమాచరించుట

247. కాలి అంగుట – కొనపై నిలచి
హస్త యుగ్మమును - పైకి జూపుచు
పరమ శివునికై - భగీరథుండు
విశ్రుతి మీర - తపంబు జేయగా
భువన గురుండగు - పార్వతీపతి
భగీరథుని తప - తపముకు మెచ్చి
ఏమి కావలెనో - కోరుకొమ్మనగ
సురగంగను ఈ - భువికి తెమ్మనె

248 ఆ భగీరథుని - కోరిక దీర్పగ
సురగంగను రమ్మ – నెను త్రినేత్రుడు
భీకర ధ్వనులతో - దివినుండి గంగ
పెను వేగముతో - ధరణిని దుముక
ఫాలనేత్రి డా - కాశ గంగను
జటాజూటమున - దాల్చెనంతట
శివుని శిరమున - చిక్కిన గంగ
అగిపోయెను – మార్గము లేక

249. పుడమిని గంగను - వదలి వేయుడని
ఫాలనేత్రుని - భగీరథు డడుగ

సంతస మొందిన - కాలకంఠుడు
ఆ భగీరథుని - కోర్కెను దీర్పగ

జటుల ధరించిన - గంగను విడచెను
కడు సుందరమగు - బిందు సరసున

అటనుండి గంగ - ఏడు పాయలై
అవనీ తలమున - పొంగి పొరలెను

250. హ్లాదిని, పావని, - నళినీ యనెడి
నామములు గొని – మూడు పాయలై

తూరుపు దిశగా - పయనమాయెను
సుచక్షువు, సీత, – సింధూ యనెడి

పేరులు గొని మరి - మూడు పాయలై
పశ్చిమ దిశగా - పారసాగెను

భగీరథుని ర - థానుగామియై
ప్రవహించె గంగ - ఏడవ పాయగ

251. మత్స్య కచ్ఛప – జలచరములతో
ఉత్తుంగ తరంగ – పటు ఘోషలతో
ఒకపరి తా ను - ద్రోక మొందుచు
ఒకపరి తాను - మందగమనయై
ఒకపరి తాను - హంసగమనియై
నర్తకివలె తా - నాట్యము జేయుచు
హిమ శిఖరంబులు - దాటెను గంగ
భగీరథుని ర - థానుగామియై

జహ్ను మహాముని గంగానదిని అచమించుట

252. సుడులు తిరుగుచు - కొండల కోనల
వెల్లువెత్తి ప్ర - వహించెను గంగ
మార్గ మధ్యమున - జహ్నుమహాముని
దివ్యాశ్రమమును - ముంచెను గంగ
జహ్నుముని యంత - కడు క్రోధమ్మున
గంగనంతట – అచమించెను
అది తిలకించిన - దేవతలందరు
జహ్నుముని జేరి - ప్రార్థన జేసిరి

253. జహ్నుమునివరా - లోక హితార్థము
గంగావాతను - తనయుగ నెంచి

వదలి వేయుడని - పరిపరి వేడగ
మునివరుడంత - ప్రసన్నుడాయెను

యోచన జేసి - కర్ణముల నుండి
గంగను తిరిగి - పుడమిని వదలెను

జహ్నుని చేత - విడువబడుటచే
జాహ్నవి యనెడి - పేరు బడసినది

(43 వ సర్గ సంపూర్ణం)

44వ సర్గ

254. పావని గంగ - ఆ భగీరథుని
రథమువెంట పా - తాళము జేరి

అరువదివేల - సగర కుమారుల
భస్మరాసులను - ముంచుచు పారి

సాగరులకు – సద్గతులు గూర్చెనని
స్వర్గ మర్త్య పా - తాళ లోకముల

పావనగంగ - ప్రవహించుటచే
త్రిపద గంగగా - పేరు గాంచెననె

255. భగీరథుండు - తర్పణలిడగ
సగర పుత్రులు - నాకమేగిరని

భగీరథుడు - రాజ్యమునేలగ
సిరులు సంపదలు - వృద్ధిచెందెనని

గంగా చరితము - వినిన వారికి
సర్వపాపములు – తొలగిపోవునని

గాధి నందనుడు - రఘు రామునకు
త్రిపద గంగా - చరితము నుడివెను

256. గంగ చరితమును - విని దాశరథులు
పరిపరి దలచుచు - రేయి యంతయు

నిదుర గానక - మేల్కొనియుండిరి
ప్రభాతంబున - గాధేయుని గని

ముని పుంగవులు — నావను బంపెను
భవదాగమనము — కోరుచుంటిరన

విశ్వామిత్రుడు - రామలక్ష్మణులు
ముని గణములతో - గంగను దాటిరి

(44 వ వర్గ సంపూర్ణం)

45, 46 వ సర్గలు

విశ్వామిత్రుడు సముద్ర మథనమును గూర్చి,
శ్రీరామునకు తెలియజేయుట

257. గంగను దాటి - రామలక్ష్మణులు
విశ్వామిత్రుని - వెంట నడువగా
గగన చుంబితా - సౌధమ్ములతో
సకల సంపదల - కాలవాలమగు
దివ్యపురము తిల - కించి నంతనే
కడు ఉత్తమమగు - ఈ పురినేలెడి
ధరణీనాథుని - ఎరుగదలచితిని
అని గాధేయుని - అడిగె రాముడు

258 మునివరు డంతట - మోదమునొంది
ఈ పురమును – వైశాలి యందురు
దేవ దానవుల - ఇరుపురి కథను
వివరింతును మీ - రాలకింపుడని
కృత యుగంబున - సురాసురాదులు
మరణము లేక - యుండుట ఎటులని
మనమునందు తడు - చింతన జేసి
సుధను బొంద స్థిర - చిత్తులైతిరి

259. మంధరగిరిని – కవ్వముజేసి
ఫణివాసుకిని - తాడుగ జేసి

ఉదధినంత - మధియింపసాగిరి
వేయి వత్సరము - లటు మధింపగ

మంధర పర్వత - శిలల తాకిడిని
నాగేంద్రుడు సహి - యింప జాలక

హాలాహలమును - బయటకు చిమ్మగ
పృథ్వీతలమున - మంటలెగసెను

260. వేలుపులందరు - భయకంపితులవ
శారదాభవుడు – శూలిని జేరి

సాగర మథనము - కథ వివరించి
హాలాహలమును - ఆశ్వాదించి

సురలందర - రక్షింపవేడగా
అంబికాపతి – అభయమునిచ్చి

గరళమంత తన - గొంతునందునా
బంధించెను ఆ - పరమదయాళు

261. దేవ దానవులు - శ్రీహరి జేరి
భక్తిమీర అం - జళులు ఘటించి

మంధరమరిగె – రసాతల సీమకు
గిరిని బయటకు - తెమ్మని కోరగ

విష్ణువంత కూ - ర్మావతారుడై
పృష్ట భాగమున - గిరిని నిలుపగా

సుర సంఘుంబులు - సాగర మధనము
వేయి వర్షములు - ముదమున సలిపిరి

262. దండ కమండల - ములను ధరించి
దేవ వితతికి - ప్రీతి పాత్రుడగు

ధన్వంతరి బుట్టె - మొట్ట మొదటిగా
అటుపిమ్మట సలి - లంబులందునా

సురుచిరమగు – కమనీయ రూపులు
అప్సరసలు ఉద - యించి రంతట

సురలు అసురలు - ఒదలుట వలన
వేశ్యవృత్తి గొని - వారు చరించిరి

263. వరుణాత్మజయగు – సురనామముంగల
తరుణి పుట్టెను - తదనంతరమున

దానవులందరు - ఆమెను విడువగ
అమరులంత వరి - యించె నామెను

సురను బొందెడి - కారణమ్ముగా
అమరులు సురలను - నామము బొందిరి

సురను బొందని - కారణంబుగా
అసురులను పేరు - దానవులందిరి

264. సాగర మథనము – సలుపుచుండగా
ఉచ్చైశ్శ్రవమను - అశ్వము జనించ

ఇంద్రుడు గైకొని - ఏగె నాకము
అంత జనించెను - కౌస్తుభంబనెడి

రత్నరాజనును - శ్రీహరి గొనియెను
వెన్నెట పుట్టెను - సుధారసంబు

దానిని గ్రోలగ - దేవదానవుల
సడుము చెలరేగె - భీకర పోరు

265. ఉభయులందునా - పెక్కురు గూలిరి
ధర్మ రక్షణము - జేయు నిమిత్తము

మోహిని రూపము - దాల్చి విష్ణువు
దానవులందర - మోసము జేయుచు

దేవతలకు సుధ - పంచి ఇచ్చెను
దిక్పాలురతో - దేవ మునులతో

ఆలరారెడి ఆ - స్వర్గధామమును
శక్రుడంత శాం - తముగ నేలెను

దితి దేవేంద్రుని జయించు కుమారునికై తపస్సు జేయుట

266. తన కుమారుల - భంగపాటు చిని
తప్త హృదయమున - తన పతి జేరి

తన కుమారులను - రణమున దునిమిన
సురపతి దునుము - కుమారుని కోరగ

కశ్యపుడంతట - కాంతను గాంచి
వేయి వర్షములు - తపమొనరించిన

మూడు జగములూ - మెచ్చెడి తనయుని
బడయగలవని - ఆశీస్సులు నిడె

267. పతి యానతిని - శిరమున దాలిచి
దీర్ఘ తపమును - దితి యొనర్చెను

ఇందుర్గిడావెను - అనుసరించి జని
పలుపలు విధముల - సేవలు జేయ

తొంబది శతముల - తొంబది ఏండ్లు
ఆటుల తపమును - ఆచరించి దితి

అమనాభు గని – అభిమానముతో
దితి ఇటులనె - ఆనందముతో

268. పది వత్సరములు - తపము జేసిన
వేయి వర్షములు - పూర్తిగ నగునిక

ముజ్జగములను - నిన్ను జయించెడి
కడు ధీమంతుడు - శక్తిమంతుడగు

అనుజుడు నీకు - కలుగును గాన
క్షీరము నీరము - కలసిన రీతిగ

మీరిరువురును - కలసి ఈ జగతి
పాలింపుడని - ప్రీతిగ పలికెను

269. ఆ మాటలు విని - కపటి హృదయుడై
సమయము కొరకు - సురపతి వేచెను

యోగశక్తిచే-వ్రజమును గొని
దితి గర్భమున - వృద్ధి జెందెడి

శిశువును సప్త - ఖండములు జేయ
మారుద మారుద - మనుచు నాదము

వినబడినంతనె - మునిసతి లేచి
ఇందుని గాంచి - ఇటుల పలికెను

270. చెరచెదవేలా – నా గర్భమును
బాలుని జంపి - పాపివైతివన

గర్భము నుండి - బయటకు వచ్చి
కరములు మోడ్చి - ప్రదక్షిణలు జేసి

నిర్మలమగు నీ వ్ర - త మంతయును
కలుషమయినది - ఈ దినమందున

కావున నేను - గర్భము ద్రుంచితి
నను మన్నింపగ - వేడుచుంటినని

271. అనిమిష నాథా - దోషమించుకయు
నీది కాదని - తెలుసుకొంటిని

నా గర్భమున - ఏడ్వురు సుతులు
ఉదయించెదరు - ప్రీతిని గావుము

మారుద యనుచు - పలికినవాలు
వారుతులనెడి - నామము బడసి

ఆకాశమున - సంచరింతురని
దితి ఇంద్రుని గని - పలికినప్పుడు

272. మొదటి కుమారుడు-యావహమ్మగను
రెండవ సుతుడు - పరివహమ్మగను

మూడవ కొమరుడు - సంవహముగను
నాల్గవ సుతుడు - నుద్వహముగను

ఐదవవాడు - వివహముగను
ఆరవ తనయుడు - పరివహముగను

ఏడవవాడు - పరావహముగను
పేరులు బడసి - తిరిగెదరు

273. బ్రహ్మ లోకమున - స్వర్గలోకమున
తారాపథమున - నాలుగు దిశలా

ప్రబలులగుచు నా - ఏడ్వురు సుతులు
సంచరించెదరు - తృప్తి మీరగా

అని పలికెడి తన - జననికి మ్రొక్కి
విధిప్రాతను శం - కించ వలదని

పలుకీతుల ఓ - దార్చి అరిగెను
అమరధామము - అమరాధిపతి

274. ఆమహేంద్రుడు ఈ - ధాత్రియందున
జనని దితికి కడు - సేవలు జేసెను

ఆటుపిమ్మట ఈ - ధరణి నంతనూ
ప్రభువిక్ష్వాకుడు - ఘనముగనేలెను

ఆతని సుతుడు - విశాలుడనువాడు
సారవివేక వి - శాల చిత్తుడు

వానిపేర ఈ - పురిని గట్టెను
ధర్మదీక్షతో - పరిపాలించెను

275. విశాలునికి సు - చంద్రుడు సుతుడు
సుచందుని సుతుడు - ధూమ్రాశ్వుడు
ధూమ్రాశ్వుని సుతుడు - సృంజయు
డనువాడు
సృంజయునికి సహ - దేవు డుదయించె
సహదేవునికి - కుశాశ్వుడు బుట్టె
కుశాశ్వుని సుతుడు - సోమదత్తుడు
సోమదత్తునికి - కాకుత్స్యుడు బుట్టె
కాకుత్స్యుని సుతుడు - సుమతి
యనువాడు

276. నే డీ పురిని - ధర్మ నిరతతో
ఏలెడివాడు – సుమతి భూపతి
ఆ ఇక్ష్వాకు కు - లోద్భవులందరు
కడు ధర్మాత్ములు-విద్యాసాంద్రులు
ప్రజల క్షేమమును - కోరెడివారు
నేటి రేయి మన - మిచట గడపెదము
రే పరిగెదము - మిథిలా పురికని
రఘురాముని గని - గాధేయుడు పలికె

277. గాధితనయు డ - రుదెంచుట తెలసి
సుమతి ఎదురేగి – పూజలు సలిపి

రామలక్ష్మణుల - గాంచినంతనే
సింహగ మనమున - భాసిలువారు

శరచాపములు - కలిగినవారు
వృషభ శార్దూల - శౌర్యవంతులు

చందమ్ముఖులు - పద్మనేత్రులు
సురలను బోలు - తేజోవంతులు

278. భానుని కాంతితో - భాసిలువారు
శుభలక్షణములు - కలిగినవారు

ఇరురూపు లొకటిగ - అమరినవారు
ది-నుండి భువికి – దిగి వచ్చితిరో

పాదచారులై ని - న్ననుసరించెడి
నవీన తేజులు - ఈ మహనీయులు

ఎవరి తనయులో - వినగోరితినని
గాధేయునితో – సుమతి పలికెను

279. అని పలికెడి ఆ - సుమతిని గాంచి
కౌశికుడంతట – కడు మోదముతో

ఆయోధ్యాధిపతి - దశరథేశుని
కొమ్మరులు వీరు - రామలక్ష్మణులు

యాగము గాచి – అసురుల దునిమి
పతి అహల్యకు – శాపము బాపి

నీ గృహమునకునున్న - శివచాపమును
చూడగ వీరు - వచ్చినారనె

280. ఆ పలుకులు విని - సుమతి మహీశుడు
రామలక్ష్మణుల - మహాతేజుల

తిలకించుట - నా భాగ్యమటంచు
ప్రమదము మీరగ - పూజలు సలుప

భాను కులీనులు – సంతసమంది
నాటిరేయి అట - గడపిరి ముదమున

ప్రభాతమ్మున - మునిగాధేయునితో
కలసి అరిగిరి - మిథిలాపురికి

(45 46 వ సర్గలు సంపూర్ణం)

47, 48 వ సర్గలు

అహల్య చరిత్ర

281. గాధేయునితో - రామలక్ష్మణులు
కడు సుందరమగు - గహన సీమలను
గాంచుచు సాగిరి - మిథిలా నగరికి
నిర్జనత్వమై - ప్రాభవముడిగిన
శిథిలమైన ముని – వాటిక యొకటి
వారు గాంచిరి - వన మధ్యమున
ఆశ్రమమేల - ఇటులుండెనని
రాముడడిగె వి - శ్వామిత్రుని గని

282. గౌతము డనెడి - ముని పుంగవుని
కడు పేరొందిన ది - వ్యాశ్రమమిది
ముని గౌతముడు - సతి అహల్యతో
తపమొనరించిన - పుణ్యాశ్రమమిది
సురలెందరో పూ - జించిన వుడమిది
అమరాధిపతి - సతి అహల్యపై
మరులు జెంది - రమించగ నెంచి
కాలము కొరకు - వేచియుండెను

283. ఒక దినంబున - వేకువ జామున
ముని ఆశ్రమమున - లేని సమయాన

ముని గౌతముని - రూపును దాల్చి
అమరాధిపతి - ఆశ్రమంబున

ప్రవేశించె అ – హల్యను గూడగ
సురనాథుడు తన - పతిరూపము గొని

తనను కామించి - వచ్చినాడని
తెలిసి అహల్య - కూడి రమించెను

284. నా కోరిక ఫలి - యించె నేటికని
నేటికి కృతార్థు - రాలనైతినని

అమరేంద్రునితో - అహల్య పలికి
పతి ఏతెంచెడి - సమయమాయెనని

శీఘ్రముగా ఇక - మరలి పొమ్మని
ప్రీతిగ పలికెను – దేవేంద్రుని గని

ఆ సమయంబున - నదీ స్నానము
ముగియించుకొని - గౌతముడొచ్చె

285. త్వరితముగా తా – నాశ్రమము వీడ
సురపతి దలచి - బయటకు రాగ

గుమ్మములో ఎదు - రాయె గౌతముడు
అనిలునితో స – మాన తేజుడగు

ముని గౌతముని - గాంచినంతనే
కంపితాంగుడై - భీతి జెందెను

గౌతముడంతట - దివ్య దృష్టిచే
ఆతడింద్రుడని - ఇట్టి గ్రహించెను

286. వంచనతో తన - రూపును దాల్చి
కామముతో తన - ఆలిని చెరచిన

దేవనాథుని - గాంచినంతనే
రతికేళికంక - పాల్పడకుండగ

వృషణములు తెగి – నేల గూలునని
కడు కోపించి – శాపమొసగెను

శాపవశమున - అనిమిషనాథుని
అండములు తెగి - నేలను బడెను

287. అటు పిమ్మట ముని - తన అలిని గని
కామాంధతో – అన్యుని గూడి

వంశ ధర్మమును - విస్మరించితివి
సర్వ ప్రాణులకు - కనబడకుండగ

దుమ్ములో పడి - చలించకుండగ
అన్నపానములు - ఆరగించక

వాయుభక్షణము - జేయుచు నీవు
పలు వేలేండ్లు – పడియుందువిట

288. పతి పదముల బడి - రోదించె అహల్య
పాపమునకు పరి - హార మెప్పుడన

రఘుకులేందుడు - రామచంద్రుడు
ఇట తన పాదము - మోపినప్పుడు

శుద్ధినొంది నను - జేరుకుందువని
శాపోపశమన – మహల్యకు జెప్పి

గౌతముడరిగె - తపము జేయగా
కడు దుఃఖితుడై - హిమాలయములకు

(47 48 వ సర్గలు సంపూర్ణం)

49వ సర్గ

రాముడహల్యకు శాపవిమోచనము జేయుట

289. అటు లమునుక్కడు - అయిన సురపతి
అనిమిషు లందర - జేరగ బిలచి
ముని గౌతముని - ఘోరతపమునకు
అంతరాయము - జేయగ నెంచి
మునిసతి గూడి - రమించిన నన్ను
మున్కి హీనునిగ - శాపమిడెనని
తనకు అండములు - తిరిగి అమరుటకు
తగిన కార్యము - యోచింపుమనె

290. వజ్రాయుధుని - దీనదశను గని
సురలందరును - యోచించుకొని
మేషాండములను - రయమున దెచ్చి
అమరేంద్రునకు - అమరించినారు
నాడు మొదలుకొని - మేషాండుడని
ఇంద్రు డంతట - పేరొందినాడని
విశ్వామిత్రుడు - రఘురామునకు
అహల్య చరితము - విశదపరచెను

291. పవలు రేయనక - నిను ధ్యానించుచు
ఎండ వానలకు - ఒడలు సడలగా

కృంగి కృశించిన - గౌతముని సతి
నీ పదముల కెం - ధూళి సోకగా

నీ రాక కిట - వేచియున్నది
అహల్యాసతికి - గ్రక్కున నీవు

శాప విముక్తిని - జేయుము రామా
అని నుడివెను - గాధేయుతప్పుడు

292. ముని గౌతముని - ఆశ్రమమందు
రామచంద్రుడు - అడుగిడినంతనె

రామపాదము - సోకి అహల్య
తొల్లి రూపమున - తేజరిల్లెను

ప్రణతులిడిన – శ్రీరామ లక్ష్మణుల
పలురీతుల - పూజించె అహల్య

రఘుకులేశుడు - వచ్చుట తెలసి
గౌతముడొచ్చి గ్ర - హించె నహల్యను

(49 వ సర్గ సంపూర్ణం)

50వ సర్గ

రామలక్ష్మణులు మిథిలానగరము జేరుట

293. రామలక్ష్మణులు - గాధేయునితో
మిథిలా నగరిని - జేరుకొనినారు

జనక మహీపతి - యజ్ఞము జూడగ
వెడలిరి వారు - ఈశాన్యమునకు

ఆచ్చెరు వొందెది - యజ్ఞవాటికను
వేదవిధులగు - పురోహితులను

పలు దేశముల - అధినాథులను
గాంచినంతనే - సంతసమొందిరి

294. జన సందోహము లేని - నిలయమున
గాధేయాదులు - విశ్రమించిరి

విశ్వామిత్రుని - ఆగమనమును
చెవి సోకగనే - జనక మహీపతి

శతానందుని - వెంట నిడుకొని
గాధి సుతునకు - పూజలు చేసి

సూర్యచంద్రుల - మాన తేజులగు
యువకు లెవరని - అడిగె కౌశికుని

295. దశరథేశుని - తనయులు వీరు
రామ లక్ష్మణు - నామధేయులు

తాటక సుతులను - గూల్చినవారు
నా యాగమును - గాచినవారు

అహల్య శాపము - బాపినవారు
నీ యింటి నున్న - శివచాపము గన

వచ్చినారలు - కుతూహలమున
అని బయలిడె - విశ్వామిత్రుడు

(50 వ పర్వ సంపూర్ణం)

298. నలువ కుమారుడు - కుశనాముండు
ఆ వంశమున జ - నించిన వీరుడు

గాధి తనయుడు - విశ్వామిత్రుడు
ధరణితలంబును - ఏలినవాడు

దిగంతముల జ - యించిన శూరుడు
జయజయధ్వనులతో - మరలు మార్గమున

కడు సుందరమై - మనసలరించెడి
ఆశ్రమ మొకటి - వారి కనులబడె

299. నానావిధ ఫల - పుష్పజాతుల
బహు విహంగముల - విలసితమయిన

అనలపుతో స - మాన తేజులగు
బ్రహ్మర్షుల దే - వర్షుల తోడ

శోభించెడి ఆ - దివ్యాశ్రమము
వశిష్ట మహా ము - నిదని తెలసి

గాధేయుడందు - ప్రవేశించి తా
వినయముతో - వందనములిడె

(51 వ సర్గ సంపూర్ణం)

52, 53, 54 వ సర్గలు

300. విశ్వామిత్రుని - గాంచి వసిష్టుడు
కడు విధంబుల - సత్కరించెను

కుశలములన్నీ - అరసిన పిమ్మట
తన ఆతిథ్యము - స్వీకరింపుమని

ముని వసిష్టుడు - కోరె కౌశికుని
నీ ప్రియోక్తులకు - మోదమొందితిని

నీ వొసంగిన – మధుర ఫలములను
ఆరగించి కడు - తృప్తి బొందితిని

301. ఆని పలికిన ఆ - గాధేయుని గని
ముని వసిష్టుడు - కోరెను పరిపరి

భూకాంతుడంత - సమ్మతించగా
శబల యనబడు - కామధేనువును

విందుకు వలయు - భక్ష్య భోజ్యములు
సమకూర్చుమని - ఆదేశింపగ

షడ్రస సోపేత - మృష్టాన్నములు
సమకూర్చె శబల - క్షణమాత్రమున

302. వసిష్టు డంతట - గాడేయూదుల
ఉచిత రీతిని - దోడ్కొని వచ్చి

ఉచితాసనమున - కూర్చుండగ జేసి
హవి పాత్రములల - సర్వ భక్ష్యములు

విందు జేసెను - తృప్తి బొందగ
సురభి మహిమ - కనుగొన్న కౌశికుడు

అపహరింపగా - ఊహను జేసి
వశిష్ట మునితో - ఇటుల పలికెను

303. ఓ మహాత్మా - నే నీకిచ్చెద
లక్ష గోవులను - హేమరాసులను

సురుచిరమైన - సైంధవములను
గోరత్నము ఈ - కామధేనువు

రత్నములు భూ - పతుల సొమ్మని
నీ కెరుక గద - ఓ మునివర్యా

కావున శబలను - నా కొసగుమని
విశ్వామిత్రుడు - వేడె వసిష్టు ని

304. గోగణంబులు - కోటి ఇచ్చినను
హేమరత్నముల - రాసులిచ్చినను

యజ్ఞాదుల కా - ధారమగుదాని
బహు విద్యలతో - వరలుదానిని

తపో ఫలితముగ - వచ్చినదానిని
ఎల్ల సమయముల - నన్ను వీడని

నా శ్రేయస్సును - కోరుకొనుదాని
నీ కొసంగుట - తగదని తెలిపె

305. వసిష్ఠుని గని - విశ్వామిత్రుడు
ఈ క్షణమందే - కామధేనువును

సేనలచే ఈడ్పిం - చుకు పోయెద
అని అనతి నిడె - తన సేనలకు

తనను హరించు - శత్రు సేనలను
అణచి వేయుటకు - అనుమతి నిమ్మని

కడు రోదించుచు - కామధేనువు
ముని వసిష్ఠుని - వేడెను మరిమరి

(52, 53, 54 వ పర్వలు సంపూర్ణం)

55 వ సర్గ

శబలను గొనిపోవుటకు విశ్వామిత్రుడు యత్నముజేసి భంగపడుట

306. దివ్య తపః ఫల - మంతర్గశక్తిచే
సురభి సృజించెను - మహావీరులను
శస్త్రాస్త్రములను - కైల నిడుకొని
మనుజ కాంతుని - సేనల ద్రుంచెను
కౌశికుండు పటు - కోపము జెంది
తన సైన్యము ద్వి - గుణీకృతి జేయగ
ముని వసిష్టుడు - శబలను గాంచి
బహుళముగా సృ - జియింపు సేనలన

307. సురభియంత ని - నాదము జేయగ
భీకరులగు ప - ప్లవులు బుట్టిరి
శబల పొదుగున - ఉద్భవించిరి
శూర వీరులగు - సైనికులెందరో
యోనియందు య - వనాళి జనించెను
శకృత్పదమున - శకృలు బుట్టిరి
రోమకూపముల - మ్లేచ్ఛులు జనించె
దుష్టుల ద్రుంచగ - రణమునందున

308. అటుల జనించిన - సేనలనంతట
విశ్వామిత్రుడు - తుద ముట్టించి

తన శత సుతులకు - ఆనతి ఇడెను
ముని వసిష్ఠుపై – దాటి కరుగమని

దాడికి దిగిన - కౌశికు సుతులను
తన నయనాగ్నుల - భస్మము జేసె

నిహత సుతులను - గాంచి కౌశికుడు
మనమున ఎంతో - వ్యధను బొందెను

309. నిర్వేదమగు - జలనిధి వోలె
కోరలు దీసిన - పన్నగము వోలె

ఘనములు కప్పిన - దినకరుని వలె
తెక్కలు ద్రెల్లిన - విహంగము వలె

కాంతి హీనమగు - కాసారము వలె
శిశిరమునందున - వృక్షము వోలె

పదవీచ్యుతుడైన - ప్రభుని రీతిగా
దర్పహీనుడై - అరిగె పురమునకు

310. గుణ భూషణుండగు - తన పుత్రునకు
రాజ్య భారమును - భుజముల నిడి

హిమవత్పర్వత - సానువు జేరి
పురహరు గూర్చి అ - చంచల భక్తితో

తపమొనరించె - పలు వర్షములు
కౌశికు తపము - మెచ్చి త్రినేత్రుడు

దివ్యాస్త్రములను - ధనుర్వేదమును
ప్రీతిగ నొసగెను - గాధేయునకు

(55 వ సర్గ సంపూర్ణం)

56 వ సర్గ

వసిష్ఠ విశ్వామిత్రుల యుద్ధము

311. దివ్యాస్త్రములను - పొంది కౌశికుడు
బలదర్పితుడై - వసిష్టు జేరి
ఆనలాస్త్రమును - ప్రయోగించగా
ఆశ్రమమంతయు - భస్మమాయెను
పక్షులు మృగములు - ముని జనంబులు
ఆక్రందించుచు - పరువిడి బోయిరి
అటుపిమ్మట గా - ధేయ తనయుడు
గ్రక్కున విడిచెను - ఆగ్నేయాస్త్రము

312 ముని వసిష్టుడు - బ్రహ్మదండమున
ప్రతిహతమొనర్చె - బ్రహ్మదండము
మహాఉగ్రుడై - కౌశికు డంతట
తన దరిగల ది - వ్యాస్త్ర సంపదను
నిర్దుష్టముగా - ప్రయోగించెను
వసిష్టు డంతట - బ్రహ్మ దండమున
సర్వాస్త్రములను - కడు మెలకువతో
నిగ్రహించెను - దరహసముతో

313. దివ్యాస్త్రములను - నిగ్రహించిన
వసిష్ఠ మునిపై - కడు క్రోధించి
కౌశికుడంతట - బ్రహ్మాస్త్రమును
గ్రక్కున విడిచెను - ఆ వసిష్ఠుపై
బ్రహ్మదండముచే - బ్రహ్మాస్త్రమును
బంధన జేసి - క్రింగె వసిష్ఠుడు
బ్రహ్మాస్త్రమును - కబళించుటచే
ప్రళయ భయంకర - రూపము నొందెను

314. ప్రళయ కాలమున - మహాశివుని వలె
తాండవించెను - ముని వసిష్ఠుడు
రోమ రోమములు - ధూమములెగసెను
శరీరమంతట - జ్వాలలు రేగెను
దేవగణములు - నివ్వెర జెందిరి
మునివరులంత - వసిష్ఠుని జేరి
శాంతింపుమని - ప్రార్థన జేయగ
ముని వసిష్ఠుడు - శాంతము నొందెను

(56 వ సర్గ సంపూర్ణం)

57 వ సర్గ

315. దివ్యాస్త్రములను - బ్రహ్మదండము
ప్రతిహతమొనర్చె - యుద్ధమునందు

కావున ఇపుడు - తెలుసుకొంటిని
బ్రహ్మబలముపై - క్షత్రియబలము

దాడి చేసినా – వీగిపోవునని
కావున నే సా - ధించగ వలెను

బ్రహ్మ ఋషిత్వము - ఏ విధినైనా
అని తలపోసెను - కౌశికుడంతట

316. ఆ వసిష్ఠుని - రణమునందున
ఎటులైనను - ఓడించవలెనని

విశ్వామిత్రుడు - దక్షిణదిశగా
పయనమాయెను - తపము జేయగ

తారను గూడి - వన మధ్యంబున
వేయి వత్సరము - తపము జేయగ

కంజోద్భవుడు - ఆట కేతెంచి
సంతసించితిని - ఘోరతపమున కనె

317. రాజబుషిగ ఇక - అలరారెదవని
దీవించి చనె - శారదాధవుడు

కఠిన తపమునకు - ఇదియా ఫలమని
కార్యమంతయు - వమ్మాయెనని

విశ్వామిత్రుడు - కడు చింతించి
బ్రహ్మపదమును - పొందువరకును

తిరిగి తపమును - జేయగ నెంచి
కఠోర తపమును - ఆరంభించెను

(57 వ సర్గ సంపూర్ణం)

58వ సర్గ

త్రిశంకుని చరిత్ర

318. ఇక్ష్వాకుల వం - శమున జనించిన
భూనాథుడు త్రి - శంకు డనువాడు
నిజదేహమున - నాకమేగుటకు
యోగ్యమైన ఒక - యాగము జేయగ
మనము నందున - సంకల్పించి
కులగురువైన - వసిష్టుని కోరగ
అది అసాధ్యము - మానవాళికని
త్రిశంకుని గని - పలికె వసిష్టుడు

319. అంత త్రిశంకుడు - శుద్ధమతులగు
వసిష్టు తనయుల - జేరి పలికెను
బొందితోడ నే - స్వర్గ మేగుటకు
యాగము జేయ - వసిష్టుని జేరి
పరిపరి విధముల - ప్రార్థించితిని
నా ప్రార్థన తా - నిరాకరించెను
మీరా యాగము - నిర్వర్తించి
నా కోరిక మన్నిం - పుడని వేడ

320. తమ జనకునికి - సాధ్యపడని పని
తమ కెవ్వరికీ - సాధ్యము కాదని
కులగురువైన వ - సిష్టుని గాదని
అన్యుల జేరుట - అపచారమని
జగదర్చికుడు - తమ జనకుండని
ఆతని పలుకులు - వ్యర్థము గావని
కావున నీవు - వచ్చిన దారినె
మరలిపొమ్ము ఓ - జననాథా యనె

121. అటుల నుడివిన - వాసిష్టుల గని
మీ జనకుడు నను - తిరస్కరించె
మీరు కూడ సా - ధ్యము గాదనిరి
కావున నేను - అన్యుని జేరెద
అని పలికిన అ - త్రిశంకుని గని
వాసిష్టులంత - కోపము జెంది
చండాలుడవై - జీవించుమని
శపియించిరి త్రి - శంకు భూపతిని

(58 వ సర్గ సంపూర్ణం)

59 వ సర్గ

322. ముని కుమారుల - శాపవశముచే
తనువు మారెను - కాలిన రీతిగ
కాంచనమయమగు - పీతాంబరములు
క్షణమున మారెను - నీలవర్ణముగ
రత్న ఖచితమగు - ఆభరణములు
వెలవెల బోయెను - కాంతిహీనమై
మెత్తని కురులు - మొరటుబారగ
చండాలాకృతి - దాల్చె త్రిశంకుడు

323. చండాలాకృతి - బొంది త్రిశంకుడు
గాధి తనయుని - ఆశ్రయించెను
తన కోరికను - ఎరుకపరచెను
జరిగినదంతయు - విశదపరచెను
ముని వసిష్ఠుపై - పగగొని యున్న
విశ్వామిత్రుడు - ఆ త్రిశంకు గని
సవనము సలిపి - బొందితోడ నిను
నాకలోకమున - కంపెద నంటిడి

(59 వ సర్గ సంపూర్ణం)

60 వ సర్గ

324 కౌశికుడంతట - తనయుల బిలచి
కృతువుకు వలసిన - వస్తు సంతతులు

సమకూర్చుడని - ఆనతినిచ్చెను
శిష్య గణంబును - జేరగ బిలచి

యాగము గొంచుగ - ద్విజోత్తములకు
వర్తమానములు - పంపుడు మీరన

ముని గణంబులు - తాపసోత్తములు
క్రతువును జూడగ - అట కేతెంచిరి

325. యాగ దీక్షితుడు - చండాలుండు
యాగ నిర్వహకుడు - క్ష్మాతల నాథుడు

ఏ లీలగ మునీం - ద్రు లందరును
భుజియించెదరు - పానభక్ష్యములు

హవనము గొనగ - అమర వర్గములు
ఎటు లేతెంతురు - యజ్ఞవాటికకు

ఈ చండాలుడు - అమరధామమును
ఎటు లేగెదడని - మునివర్గములనె

326. యాగము వలదని - వారు దెలిపిన
గాధేయుడు కో - పించి శపించని

మనమున దలచిన - మునిపుంగవులు
యాగము వారు - నిర్వర్తించిరి

హవిర్భాగమును - స్వీకరింపుడని
దేవేంద్రాదుల - నాహ్వానించెను

సురాదులెవ్వరు - రాకుండుట గని
విశ్వామిత్రుడు - శపథము జేసెను

327. ధరణీనాథ - ఓయి త్రిశంకా
నా తపః ఫలము - అంతయు నీకు

ధారబోసి నిను - స్వర్గధామము
బంపెద నేను - ఈ క్షణమందున

అని గాధేయుడు - తపోమహిమచే
త్రిశంకుని స్వ - ర్గమునకు జేర్చగ

దేవేంద్రాదులు - ఆ త్రిశంకు గని
తల్లకిందులా - పుడమిని ద్రోసిరి

328. తల్లక్రిందుల త్రి - శంకుడు బడచు
విశ్వామిత్రా - నన్నీ గతిని

పుడమిని బడ - శాసించె శక్రుడు
నను కాపాడగ - వేడుచుంటినని

ఆర్తనాదమును - జేసె త్రిశంకుడు
కౌశికుడంత - త్రిశంకుని గాంచి

స్వర్గమునకు పగిది - సృష్టిని జేసి
అందు త్రిశంకుని - ఉంచగ నెంచెను

329. ముని మనమును గ్ర - హించిన సురలు
భ్రాంతిని జెంది - పటు రయమ్మున

కౌశికు జేరి - ఇటుల పలికిరి
మహాభాగ ఈ - నరనాథుండు

గురు శాపమును - బొందినవాడు
బొందితోడ దివి - జేరకూడదని

సృష్టికి ప్రతి సృ - ష్టి జేయవలదని
పరిపరి విధముల - వేడె కౌశికుని

330. నిజదేహమున - దివి కంపెదనని
బాస జేసితిని - ఈ త్రిశంకునకు

నాకభూలోక - మధ్య భాగమున
జ్యోతిర్మండల - మునకు వెలుపల

నే సృజియించిన - స్వర్గమునందు
సురభోగముల - తేలియాడుచు

అందు త్రిశంకుడు - తల్లకిందుల
దివేందుని వలె - తేజరిల్లుననె

(60 వ సర్గ సంపూర్ణం)

61, 62, 63 వ సర్గలు

విశ్వామిత్రునకు నలువ బ్రహ్మఋషిత్వ మొసగుట

331. తన తపమునకు - అంతరాయము
కలుగు ప్రాంతము - ఉండగరాదని
పశ్చిమ దిశగా - కౌశికుడేగెను
వనాంతరముల - పుష్కర తటిని
తపము సేయగా - నిశ్చయించుకొని
ఫల మూలములే - ఆహారముగా
నిష్టా గరిమల - పలు వర్షమ్ములు
గాధేయుడట - తపము జేసెను

332. విశ్వామిత్రుని - ఘోర తపమునకు
మెచ్చి విరించి పి - త్యక్షమాయెను
సంతసించితిని - నీ తపమునకు
ఋషిత్వ పదము - నీకొసగితి నన
ఇంత తపమునకు - ఇదియా ఫలమని
బ్రహ్మ పదమును - బడయుట కొరకు
తిరిగి తపమును - ప్రారంభించగ
దేవగణములు - భీతి జెందెను

333. ఆది గాంచిన - దేవేంద్రుడంతట
కౌశికు తపము - భగ్నము జేయగ

దేవకాంతలలో - కడు రూపసి యగు
మేనక నంపెను - తపోభూమికి

విద్యుల్లతవలె - ప్రకాశించెడి
మేనకను గని - ముగ్ధుడాయె ముని

ఆమెతో కూడి - రమించవలెనని
చేర బిలిచెను - ఆశ్రమమ్మునకు

334. మేనక ముదమున - సమ్మతించగా
విశ్వామిత్రుడు - మన్మథవశుడై

పది వర్షమ్ములు - పగలు రేయనక
కామక్రీడల - కాలము గడపెను

కడకొక దినమున - కన్నులు దెరచి
ఆది యంతయు - సుపర్వుల పనియని

బాలిసుండనై - మోసపోతినని
చేసిన పనికి - కడు చింతించెను

335. అటు తపించిన - కౌశికుడంతట
పంపివేసె అం - దుండి మేనకను

తన తపమంతయు - వ్యర్థమాయెనని
కామ విజయము - బొందగ నెంచి

ఉత్తరమున శీ - తాద్రిని జేరి
కౌశికీ నదీ - తీరము నందున

శత వర్షమ్ములు - తపము జేయగా
నలువయంత పో - త్యక్షమాయెను

336. విశ్వామిత్రుని - నలువ మెచ్చుకొని
నేటినుండి బ్ర - హ్మర్షి వైతివని

వరము నొసగిన - నలువను గాంచి
ఇంత తపమునకు - ఇదియా ఫలమన

మద మచ్చరములు - విషయ వాంఛలు
అధిగమించి జి - తేంద్రియత్వమును

పొందువరకు ఘన - తపము జేయుమని
నలువ నుడివెను - గాధేయునితో

337. బ్రహ్మ ఋషిత్వము - పొందువరకును
తపమును వీడననీ - దీక్ష వహించి

పంచాగ్నుల మధ్య - మునగిలచుకొని
ఊర్ధ్వ ముఖంబుగ - కరములు చాపి

ఎండ వానలకు - చలికి చలింపక
వాయు భక్షణము-జేసి కౌశికుడు

ఘోర తపంబును - ఆచరించగా
దేవతలందరు - భీతి జెందిరి

(61, 62, 63 వ పర్గలు సంపూర్ణం)

64 వ సర్గ

విశ్వామిత్రుడు రంభను శపించుట

338. ఇందుర్రిడంతట - రంభను పిలచి
విశ్వామిత్రుని - చెంతను జేరి
వాని స్థిరత్వము - భగ్నము జేయుము
అని శాసించిన - వజ్రాయుధు గని
ఉగ్రతపంబున - ఉన్న కౌశికుడు
నన్ను గాంచిన - శాపమిడు కదా
కావున నేను - అరుగజాలను
వేరొక మార్గము - ఆలోచింపుడు

339 అని పలికిన అ - రంభను గాంచి
భయము వీడుము-ధైర్యము బూనుము
బాల సమీరుడు - సుమసాయకుని
తోడుగ నేను - గొని వచ్చెదను
నీవు జయంబును - పొందుట తథ్యము
అలోచింపక - అరుగుము నీవన
కౌశికు తపము - భగ్నము జేయగ
రంభ వెడలెను - తపోభూమికి

65 వ సర్గ

341. కోపము బూని - శపియించుటచే
మరల తన తపము - భంగమాయెనని

కౌశికుడంతట - మది చింతించి
కామ క్రోధముల - బయటకు నెట్టి

కడు క్లేమంబగు - ఈ దేహమును
బ్రహ్మ ఋషిత్వము - పొందునందాక

శుష్కింపగ నే - జేయనెంచితని
పరితిన బూనెను - విశ్వామిత్రుడు

342. అని తలచి ఆ - ఋషివరుడంతట
తూర్పు ముఖముగా - పయనమాయెను

స్వర్గాధిపతి - సలుపు విఘ్నములు
లెక్కజేయక - శత వర్షములు

శ్వాస బంధించి - నిరాహారిగా
ఘనతపంబును - జేసినంతనే

మూర్ధమందున - ధూమము లెగయగ
ముల్లోకములు - కలవర జెందెను

343. కౌశికు శిరమున - ధూమ మెగయగ
దిక్కులన్నియు - సంచలించెను

పృథివీతలము - వణకసాగెను
కర్మసాక్షికి - కాంతులు తరిగెను

హవ్యవాహనుడు - శీతలుడాయెను
సాగరుడంతట - పొంగి పొరలెను

బహుబలుడు - ఊర్ధ్వతిని వీచెను
కర్మకులెల్ల ఆ - కర్మకులాయెను

344. అది గాంచిన ఇం - ద్రాది దేవతలు
భయకంపితులై - తరలి వచ్చిరి

గాధి తనూజా - సంతసించితిని
బ్రహ్మ ఋషిత్వము - నీకొసగితినని

నలువ ప్రీతిగా - పలికినంతనే
విశ్వామిత్రుడు - తృప్తిని బొంది

కడు వినయముగా - బ్రహ్మకు ప్రణమిడి
తన కోరికను - ఈ విధి తెలిపెను

345. ముని వసిష్టుడు - చెంతకు వచ్చి
బ్రహ్మర్షీ యని - పిలచిన గాని

తృప్తి చెందనని - కౌశికుడనగా
నలువ యంత - వసిష్టుని పిలువగ

ముని వసిష్టుడు - రయమున వచ్చి
విశ్వామిత్రుని - గాంచినంతనే

బ్రహ్మర్షీ యని - ప్రీతిగ బిలచి
ఆలింగనము - జేసెనప్పుడు

346. ముని వసిష్టుని - విశ్వామిత్రుడు
అతి ఘనముగ - పూజించి పంపెను

మహాశూరుడు - మహాభాగుడు
ధర్మపరుండు - తపోధనుండు

ధరణీయంతయు - తిరిగినవాడు
మునిశ్రేష్టు ండు - విశ్వామిత్రుడు

అని నుడివెను గా - ధేయుని చరితము
శతానందుడు - రాముని వినుమని

347. బ్రహ్మర్షియైన - మహాభాగుని
చరితము విని - నే ధన్యుడనైతిని

అని పలికిన ఆ - జనక మహీపతి
విశ్వామిత్రుని - పూజించుకొని

దశరథ తనయుల - నిడుకొని వచ్చిన
ముని కౌశికునకు - కృతజ్ఞతలిడి

మరుసటి దినమున - దర్శింతునని
అనుమతి గైకొని - అరిగె జనకుడు

(65 వ సర్గ సంపూర్ణం)

66 వ సర్గ

జనక మహీపతి శివధనువును గూర్చి తెలియజేయుట

348. మరుసటి దినమున - జనక మహీపతి
ముని గాధేయుని - రామలక్ష్మణుల
యథావిధిగ - సన్మానము జేసి
వచ్చిన పని శల - విమ్మని గోరగ
కౌశికుడంత - జనకుని గాంచి
తామరసాప్త - కులాబ్ధిచంద్రులు
దశరథ సుతులు - రామలక్ష్మణులు
శివచాపము గన - వచ్చినారనె

349. తనను పిలవని - దక్షుని యాగము
ధ్వంసము జేయగ - ఉగ్రరూపుడై
ధనువు నిడుకొని - నీలకంఠుడు
ఏగుదెంచెను - యజ్ఞవాటికకు
హవిర్భాగము - తన కీయకనే
స్వీకరించిన - సురలను గాంచి
వారి శిరములు - తృంచగ బూనిన
పరమశివుని గని - భీతి జెందిరి

350. భీతావహులగు - ఆమరులంతట
శివుని స్తుతించి - పరిసన్నుని జేసిరి

పరమేశ్వరుడు - దేవ గణములకు
శివధనస్సు నిడి - మరలిపోయెను

మా పూర్వీకుడు - దేవరాతుడు
సురలనుండి శివ - ధనువును బొందెను

నాటినుండి మా - ఇంట నున్నది
నిత్య పూజలు - గైకొనుచున్నది

జనకుడు సీత జన్మ వృత్తాంతము దెలుపుట

351 ఒకపరి నేనొక - క్రతువును జేయగ
యాగభూమిని - దున్నుచుండగా

నాగలి కొమ్మున - నాకు లభించెను
దివ్యకాంతుల - తేజరిల్లెడి

ముద్దుపాప ఒక - పెట్టె యందున
నాగటి చాలున - జన్మించుటచే

సీత యను పేరు - పెట్టుకొంటిని
ప్రాణముకన్నను - పెంచితి మిన్నగ

352. శివచాపమును - ఎక్కు పెట్టగల
వీర్యవంతునకు - సీతనిత్తునని
ప్రకటన జేసి - పత్రములంపితి
రాజవరేణ్యులు - యత్నము జేసి
భంగము నొంది - తిరిగిపోయిరి
కన్న తనయను - నే నొసగుటకు
ఇష్టము లేక - అటు జేసితినని
నాపై పగగొనె - రాజులెందరో

353. అటు పిమ్మట - వారందరు గూడి
ముట్టడి జేసిరి - మిథిలాపురిని
అంతట నేను - తపమొనరించి
సకల దేవతల - ఆరాధించి
పొందితి నేను - కడు సేనలను
శత్రువుల పైన - రణమును జేయ
ప్రాణములరచేత - బట్టుకొనివారు
పరుగులిడితిరి - యాజిని వీడి

67 వ సర్గ

రఘురాముడు శివధనుర్భంగము గావించుట

354. కౌశికు మునివరు - కోరిక దీర్పగ
జనకుడు పలికె - మంత్రులను గని
శివచాపమును - యాగశాలకు
కడురయమున - రప్పించుడు అనగా
బలవంతులగు - భటు సముదాయము
శివ ధనువును ర - ప్పింపగ బంపిరి
అష్ట చక్రముల - ఇనుప పేటికలో
ఉన్న ధనువును - లాగుచు దెచ్చిరి

355. గరుడ గంధర్వ - కిన్నెరాదులు
సురలుగాని మరి - అసురులు గాని
నేటివరకు ఈ - శివధనుస్సును
ఎక్కు పెట్టగా - విఫలము జెందిరి
తుదకు వారు - కదలించరైతిరి
నా సంకల్పము నె - రవేరు సమయము
ఎపు డేతెంచునో - అని వ్యధనొంది
గాధేయుని గని - జనకుడు పల్కెను

356. గురు కౌశికునకు - శివ చాపమునకు
సీత జనకునకు - వందనములిడి

పెట్టెలోన గల - శివ ధనస్సును
కడు మెలకువతో - బయటకు దీసి

శివ చాపమును - ఎక్కు బెట్టెను
ఆకర్ణాంతము - నారి సంధింప

ఘోర నినాదము - ఉద్భవించగ
ఫెళ్ళు ఫెళ్ళున - విరిగె చాపము

357. ఆ నిర్ఘోషకు - భూనభంబులు
దద్దరిల్లెను - పటుతరంబున

దిగ్గజంబులు - వణకసాగెను
నీరధులంత - ఘోషలాపెను

ఘనకార్ముక వి - చ్ఛేదనమునకు
రామలక్ష్మణ - గాధేయాదులు

జనక మహీపతి - తప్ప అందరును
మూర్ఛ నొందిరి - మహాధ్వనిని విని

358. జనక మహీపతి - అచ్చెరువొందెను
దశరథ రాముని - వీరత్వము గని

నా సంకల్పము - నెరవేరె నేటికని
సీతకు తగిన - వరుడు లభించెను

సీతారాముల - కళ్యాణమును
కనుల పండువుగ - నే గావించెద

అని జనకుడు - గాధేయుని జేరి
సమ్మతింపగా - ఆనతీయుమనె

(67 వ పర్వ సంపూర్ణం)

68 వ సర్గ

జనక మహారాజు దశరథుని కడకు వార్తాహరుల నంపుట

359. జనక మహీపతి - శుభవార్తను గొని
కడు వేగంబుగ - వార్తాహరులు
అయోధ్యపురిని - జేరుకొంటిరి
దశరథేశు గని - ముకుళితకరులై
మిథిలాధిపతి - వార్తాహరులము
శుభవార్తను గొని - వచ్చినారమని
ప్రీతిగ బల్కిరి - వీనుల విందుగ
దశరథరాజు - సంతసించగ

360. రామచంద్రుడు - శివచాపము గొని
సంధించగ అది - తునియలాయెనని
ధరణిజాత కు - మారి సీతకు
తగినవరుండు - రఘురాముడని
సీతారాముల - కళ్యాణమునకు
ఆశీస్సులిడి - తరలి రండని
జనక మహీపతి - ఆహ్వానమని
దూతలు బలికిరి - కడు ముదంబున

(68 వ సర్గ సంపూర్ణం)

69వ సర్గ

దశరథుడు బంధువర్గముతో మిథిలా నగరమునకు తరలి వెళ్ళుట

361. ముని వసిష్ఠుడు - వామదేవుడు
కశ్యప జాబాలి - కాత్యాయనులతో
సుమంత్రాదులగు - అష్టమంత్రులతో
రథగజ తురగ - పదాతి దళములతో
కడు శూరులగు - సేనాపతులతో
బంధుమిత్రుల - పరిజనములతో
దశరథేశుడు - సంతసమ్ముతొ
తరలి వెళ్ళెను - మిథిలాపురికి

362. అయోధ్యాధిపతి - విదేహరాజ్యము
చేరిన సంగతి - వినిన జనకుడు
కడు ముదమ్మున - ఎదురుగ నేగి
ఉచిత రీతి - సన్మానము జేసి
వెంట నిడుకొని - విడిదికి జేర్చి
వసతులందరికి - స్వయముగ జూచి
మరుసటి ఉదయము - కలసికొందమని
అనుమతి గైకొని - అరిగె గృహమునకు

363. సేవలందుకొని - మగపెండ్లివారు
వారి విడిదుల వి - శ్రాంతి చెందిరి

దశరథుడంతట - రామలక్ష్మణా
గాధేయులతో - ముచ్చటించెను

చేయగవలసిన - పెండ్లి పనులతో
రూపు క్షణముగా - రేయి గడచెను

తూర్పున భానుడు - ఉదయించగనే
పురము వెలుగొందె - అలకాపురివలె

(69 వ సర్గ సంపూర్ణం)

70 వ సర్గ

వసిష్ఠ మహాముని రాముని వంశక్రమమును తెలుపుట

364. జనక మహీపతి - తన తమ్ముడగు
కుశధ్వజునితో - యాగము జరిపి
దశరథాదులను - రమ్మని పిలచి
యథావిధిని స - త్కారము జేసి

మంత్రి పురోహిత - బంధుమిత్రులతో
సభ దీర్చినారు రాజన్యులతో
అంత వసిష్ఠుడు - సభలో నుడివెను
రామచంద్రుని - వంశక్రమమును

365. నలువకు కలిగె - మరీచి యనువాడు
మరీచి కుమారుడు - ముని కశ్యపుడు
కాశ్యపునకు జని - యించెను సూర్యుడు
రవికి కలిగెను - మనువనువాడు

మనువుకు కలిగె ఇ - క్ష్వాకు డనువాడు
మొదట అయోధ్యను - ఏలిన నరపతి
ఇక్ష్వాకుని సుతుడు - కుక్షి యనువాడు
వాని సుతుడు - వికుక్షి యనువాడు

366. వికుక్షుని సుతుడు - బాణుడనువాడు
వాని కుమారుడు - అనరణ్యుండు

అనరణ్యు సుతుడు - పృధువనువాడు
వానికి కలిగె త్రి - శంకుడనువాడు

త్రిశంకుని సుతుడు - దుంధుమారుడు
వాని సుతుడు మాం - ధాత యనువాడు

మాంధాతకు సు - సంధి కుమారుడు
సుసంధి సుతుడు-ధృవసంధియనువాడు

367. ధృవసంధికి జని - యించెను భరతుడు
భరతు కుమారుడు - అసితు డనువాడు

అసితునకు జ - నించె సగరుడు
అతని కుమారుడు - అసమంజసుడు

అసమంజుని సుతుడు - అంశుమంతుడు
అంశుమంతు సుతుడు - ఆ దిలీపుడు

దిలీపునికి బుట్టె - భగీరథుడు
వానికి కలిగె క - కుత్స్థుడనువాడు

368. కకుత్స్థు సుతుడు - రఘువనువాడు
వాని తనయుడు ప్ర - వృద్ధుడనువాడు

ప్రవృద్ధుని సుతుడు - శంకణుండు
వానికి కలిగె సు - దర్శణుడనువాడు

సుదర్శణు సుతుడు - అగ్నివర్ణుడు
అగ్నివర్ణునికి - శీఘ్రగుడు బుట్టె

శీఘ్రగునకు - జనించెను మరువు
మరువు కుమారుడు - ప్రశుశ్రుకుడు

369. ప్రశుశ్రుకునికి - అంబరీషుడు
అంబరీషునకు - నహుషుడు సుతుడు

నహుషుని సుతుడు - యయాతి
యనువాడు
యయాతికి నా - భాగు డుదయించె

నాభాగుని సుతుడు - అజుడనువాడు
అతని సుపుత్రుడు - దశరథరాజు

దశరథునకు - కుమారులు నల్వురు
రామలక్ష్మణ - భరత శత్రుఘ్నులు

370. రఘురాముడు ప - రాక్రి విక్రముడు
అంత యశము గల - వారి వంశముతో

వియ్యమొందుట - కడు శుభకరమని
నీ ద్వితీయసుత - ఆ ఊర్మిళను

లక్ష్మణునికొసగి, నా - మాట తీర్చుమని
ముని వసిష్ఠుడు - సభలో తెలిపెను

రామచంద్రుని - వంశక్రమమును
జనక మహీపతి - సంతసించెను

(70 వ సర్గ సంపూర్ణం)

71, 72 వ సర్గలు

జనక మహారాజు తన వంశ క్రమమును వివరించుట

371. అ ఇక్ష్వాకుల - వంశక్రమమును
జనక మహీపతి - అలకించెను
వసిష్టాది ముని - ముఖ్యులందరికి
బద్ధాంజళుడై - ఇటుల పలికెను
కన్యాప్రధాన - సమయమందున
తన వంశమును - వివరింతునని
కన్యాదాతగ - తన ధర్మమని
సభలో దెలిపెను - మిథిలాధిపతి

372. ముజ్జగములలో - పేరు కలవాడు
నిమి యనువాడు - మూల పురుషుడు
నిమి తనయుండు - మిథి యనువాడు
మిథిలాపురి ని - ర్మించినవాడు
మిథి కుమారుడు - ఉదావసుండు
అతని తనయుడు - నందివర్ధనుడు
నందివర్ధనుని సు - తుడు సుకేతుడు
సుకేతుని సుతుడు - దేవరాతుడు

373. దేవరాతు సుతుడు - బృహద్రథుండు
అతని సుపుత్రుడు - మహావీరుడు

మహావీరుని - సుతుడు సుధృతి
సుధృతికి బుట్టె - దృష్టకేతుడు

దృష్టకేతునకు - హరియశ్వుండు
అతని కుమారుడు - మరువనువాడు

మరువ కుమారుడు - ప్రతింధకుండు
ప్రతింధకు సుతుడు - కీర్తిరథుండు

374. కీర్తిరథుని సుతుడు - దేవమీఢుడు
అతని కుమారుడు - విభుడనువాడు

విభుని కుమారుడు - మహేంద్రకుడు
అతని తనయుడు - కీర్తిరాతుడు

కీర్తిరాతునికి - మహారోముడు
అతని కొమరుడు - స్వర్ణరోముడు

స్వర్ణరోమునికి - హ్రస్వరోముడు
అతని సుతులము - మే ఇరువురము

375. అని జనకుడు తన - వంశకర్తమును
కడు ముదమ్మున - సభకెరిగించెను
నా కుమార్తెలగు - సీత ఊర్మిళల
రామ లక్ష్మణులకు - నే ఒసగెదనని
రాబోవు మంచి - శుభ లగ్నమున
ఉత్తర ఫల్గుణి - తారయందున
కళ్యాణములు - జరిపించుదమని
మిథిలానాథుడు - ప్రీతిగ పలికెను

376. ఆ సమయమున - వసిష్ట కౌశికులు
ఒకరికొకరిగా - సంప్రదించుకొని
జనకుని తమ్ముడు - ఆ కుశధ్వజుని
ఇరువురు సుతలు - తమకు నచ్చిరని
ఆ కన్యలను భర - త శత్రుఘ్నులకు
ఆ లగ్నమునకే - పెండ్లి సేయుడని
సభలో పలుకగ - సమ్మతించిరి
దశరథ జనక - మహీపతులిర్వురు

(71 72 వ సర్గలు సంపూర్ణం)

73 వ సర్గ

377. అటు పిమ్మట ఆ - దశరథాదులు
విడిదికేగి సుఖ - నిదుర జెందిరి

మరుసటి దినమున - వేకువజామున
గోదానములు సు - వర్ణ దానములు

రాజసుతులచే - చేయించిరిరి
కేకయరాజ సు - తుడు యుదాజిత్

అట కేతెంచెగ - బావమరిది గని
దశరథుడంతట - సన్మానించెను

78. మా జనకుడు మీ - కుశలము లడిగెను
మా క్షేమములు - మీకు తెలుపమనె

భరతుని గాంచగ - కోరిక కలిగి
తోడ్కొని రమ్మని - నన్ను బంపెను

నే అయోధ్యకు - జేరుకొంటిని
పెండ్లివార్త విని - మురిసిపోతిని

సంతసించి నే - నిటకు వచ్చితన
దశరథుతెంతో - మోదము చెందెను

379. వేకువజామున - లేచి దశరథుడు
సకలాభరణ - భూషితులయిన

తోరణాంబులను - కరముల ధాల్చిన
పలు శోభలతో - వెలుగులు జిందెడి

రామలక్ష్మణ - భరత శత్రుఘ్నుల
విశ్వామిత్రి వ - సిష్టాదులతో

కడు విజయంబగు - సుముహూర్తమున
తోడ్కొని ఏగెను - యాగశాలకు

380. అటులేతెంచెడి - వారిని గాంచి
ఎదురుగ నేగి - జనక మహీపతి

సర్వభూషణా - భూషితులయిన
సర్వమంగళా - కారులైనట్టి

కడుశోభల - అలరారుచుండెడి
నలువురు పెండ్లి - కుమార్తెలుముదమున

వేచియున్నారు - పెండ్లి వేదికను
అనుచు జనకుడు - ఆహ్వానించెను

381. జనక మహీపతి - మునివసిష్టు గని
మునినాయక ఇక - వివాహమునకు

వలయు క్రియలను - సలుపవలెనన
శాస్త్రోక్తముగా - కడు ఆందముగా

పెండ్లి వేదికను - అలంకరించి
సప్తజిహ్వాని - వెలయగ జేసి

పుష్పగంధములు - హేమ పాత్రలు
అక్షతలున్న - స్వర్ణపాత్రలు

382. జాజాల పాలికలు - సుక్కుపంబులు
అర్ఘ్యపాత్రలు - శంఖపాత్రలు

సాంకురంబగు - కుంభ సంతతులు
ధూపదీపముల - వజ్రిపాత్రలు

మంత్రయుక్తమగు - దర్భలు పరచి
ముని వశిష్టుడు - కడు సంప్రీతిని

వధూవరుల ఆ - భ్యుదయముకొరకు
మంగళకరమగు - హోమము జేసెను

383. జనక మహీపతి - కడు హర్షముతో
జలజ పత్రాయత - లోచనుని గని

వినుత సుశీల - నా సుత సీత
నేడు మొదలు ఇక - నీ సతి సీత

నీ జతగూడిన - పూత చరిత్రి
నిన్నెడబాయని - మహా పతివ్రత

పాణిగ్రహణము - ఇక గావింపుము
నీ అర్ధాంగిగ - స్వీకరింపుమని

384. శుభమంత్రంబుల - పూతజలముల
రఘురాముని ఇరు - కరములందున

ధారబోసెను - జనక మహీపతి
సురవాద్యంబులు - మిన్నుముట్టగా

అప్సరాంగనలు - నాట్యము జేసిరి
దేవఋషులు కడు - సంతసించిరి

సురలందరును - కుసుమవర్షమును
సీతారాములపై - కురిపించిరి

385. అటుపిమ్మట ఆ - మిథిలాధిపతి
ఓ లక్ష్మణ ఈ - ఊర్మిళను గొనుము
ఓ భరతా మాం - డవిని గొనుము
శత్రుఘ్నా శ్రుత - కీర్తిని గొనుము
అనుచు జనకుడు - ముగ్గురు వరులను
పాణి గ్రహణము - జేయగోరుచు
శుభమంత్రంబుల - పూతజలములు
ధారబోసెను - వారి కరములు

386. ఆ విధి దశరథ - రాకుమారులు
జనక కుశధ్వజు - రాజతనయుల
పాణిగ్రహణము - గావించినారు
వేదయుక్తముగ - అగ్నివేదికకు
ప్రదక్షిణలు జేసి - ప్రణమిల్లినారు
తల్లిదండ్రులకు - అత్తమామలకు
పెద్దలందరికి - వందనములిడి
శుభాశీస్సులు - అందుకొనినారు

(73 వ సర్గ సంపూర్ణం)

74వ సర్గ

387. మరుసటి దినమున - విశ్వామిత్రుడు
వధూవరులను - జేరగ బిలచి
ప్రీతి మీరగా - దీవెనలొసగి
దశరథ జనక - మహీపతుల దరి
శలవు గైకొని హి - మాలయములకు
వెడలెనాతడు - తపము జేయగ
దశరథాదులు - జనకునికవుడు
వీడ్కొలు పలికి - మరలె ఆయోధ్యకు

388. శత సహస్రముగ - గోగణంబులు
నవరత్నయుత - భూషణంబులు
రత్నరజిత సు - వర్ణరాసులు
రత్న విలసిత - కంబళములు
శత సహస్రముగ - దాస జనములు
రథ గజ తురగ - పదాతి దళములు
జనకుడంత తన - తనయుల కొసగి
ప్రీతిగ బంపెను - మెట్టినింటికి

దశరథుడు దుశ్శకునముల గాంచుట

389. దశరథాదులు - సంతసమ్మున
ఆయోధ్య నగరికి - ఏగుచుండగా
మార్గమధ్యమున - అతి ఘోరముగా
చెడు శకునములు - గోచరించెను
పక్షులు కూసెను - భయంకరముగా
మృగావళులు ప్ర - దక్షిణలు జేసె
దశరథరాజు - మునివసిష్టు గని
భీతిగ పలికె - ఇదేమి వింతయని

390. పక్షుల కూతలు - తెలుపుచున్నవి
అతి ఘోరమగు - భీతి కలుగునని
ప్రదక్షిణలు జేయు - మృగముల పోకడ
తెలుపుచున్న దుప - శాంతి కలుగునని
కావున భయమును - విడనాడుమని
దశరథుని గని - వసిష్టుడు పలికెను
ఆ సమయంబున - పెను సుడుగాలులు
అతి భీకరముగ - సాగెనచ్చట

పరశురాముడు ప్రత్యక్షమగుట

391. నలుదిశలందు - దుమారమెగసెను
తరు సంతతులు - పుడమిని గూలెను
పెను చీకటులు - భానుని గ్రమ్మెను
పరిళయ ఘోషతో - ధరణి వణకెను
రథ గజ తురగ - పదాతి దళములు
పటాపంచలై - మూర్ఛనొందెను
దశరథాదులు - కడు అచ్చరమున
జూడసాగిరి - ఏమగునో యని

392. గాంచిరి వారు - క్రోధలోచనుని
హిమగిరి బోలు - మహోన్నతుని
ధనుర్ధారిని - భీమరూపుని
ఘనచాపము - ధరించినవానిని
మూపున పరశువు - దాల్చినవానిని
క్షత్రియులను - కడతేర్చినవానిని
తేజోమయుని - పరశురాముని
దశరథాదులు - గాంచిరంతట

(74 వ సర్గ సంపూర్ణం)

75 వ సర్గ

పరశురాముని గర్వభంగము

393. పరశురాముని - గాంచినంతనే
ముని వసిష్టు డిటు - యోచన జేసెను
తండ్రి మనసునకు - దృప్తిని గూర్చగ
పరశువును గొని - కక్షను బూని
ఇరువది యొక్క - పర్యాయములు
ధరణీపతులను - దునిమె నీతడు
మరల రాజులకు - కీడొనరించగ
ఇటులరుడెంచెనా - అని యోచించెను

394. వసిష్టాది ముని - వర్యులంతట
భార్గవరాముని - కర్ఘ్యములిచ్చి
పూజింపగ సం - ప్రీతిని బొంది
భృగురాముడు - శ్రీరాముని గని
కౌశికు యాగము - గాచినావట
శివచాపమును - ద్రుంచినావట
కడు అద్భుతమగు - నీ వీరత్వము
పరికింపగ నే - నిటకు వచ్చితనే

(75 వ సర్గ సంపూర్ణం)

76 వ సర్గ

395. ప్రళయకాలపు - రుద్రునివోలె
పటు కోపమున - హుంకరించెడి

పరశు రాముని - గాంచినంతనే
పాదములంతట - పట్టుదప్పగా

కనులనుండి భా - ష్పములు రాలగ
బంధుజనము పరి - వారము జూడగ

దీనత దోపగ - ముకుళితకరుడై
దశరథేశుడు - ఈ విధి పలికెను

396. ధరణీయందు గల - ధరణీపతులను
తప్పక నిరువది - యొక్కమారులు

నీ జనకుని సం - తుష్టుని జేయగ
నీ పరశువుతో - ద్రుంచినావు గద

పిమ్మట నీవు - కినుకను విడచి
రాజవరులకు - మేలు జేసితివి

మరల నేడు కో - పాగ్ని రగులుటకు
కారణమేమొ - తెలియకున్నదనె

397. సంతతి లేమిచే - నను విడచితివి
యజ్ఞఫలముగా - నాకు కలిగిన

రఘురాముతు నా - ఆరవపుత్రుము
పదహారేండ్ల - నవయౌవ్వనుడు

పరిణయమిపుడే - గావించితిని
రాము తప్పిదము - ఒప్పుగ గైకొని

నీ ఔదార్యము - జూపించుమయా
శాంతింపుమయా - రేణుక తనయ

398. పరశురాముని - మొండిపట్టు గని
తన జనకుని కడు - దీనతను గని

శ్రీ రఘురాముడు - ఆగ్రహమును గొని
విష్ణుచాపమును - వానినుండి గొని

శరసంధానము - జేసినంతనే
వానియందు గల - విష్ణుతేజమును

హరియించెను ఒక - క్షణ మాత్రమ్మున
పరశురాము గని - రాముడిటులనె

399. ముని కౌశికుని - బంధువగుటచే
బ్రాహ్మణుండవై - బుట్టుటచేత

చంపజాల నీ - శరమును వదలి
ఒకపరి నే సం - ధించిన శరము

వ్యర్థము జేయుట - సాధ్యము గాదు
నీవార్జించిన - పదగతిగాని

సంపాదించిన - తపమునుగాని
శరమున కాహతి - జేయగ పలికెను

400. ఆటుల పలికెడి - శ్రీ రాముని గని
తన తపమునె - ఖండింపగ వేడెను

రాముని శరము - భార్గవరాముని
తపః ఫలమును - తృటిలో తృంచెను

భార్గవ రాముడు - తెలివిని బొంది
నీ మాయను పరి - కింపగ లేక

నా హృదిలో నిను - తప్పగ దలచితి
ఎరిగితి నేను - జగతీపతివని

401. నీరధి సుతశ్రీ - లక్ష్మీపతివని
నీదరి నేను - ఓడిపోతినని

గర్భభంగము - నేనొందితినని
లజ్జ యొకింతయు - లేదు మనమున

నీ మహత్మ్యము - నాకెరిగించగ
వచ్చితివా ఓ - నీరజలోచన

అని శ్రీరాముని - పరిపరి పొగడి
మహేంద్ర గిరికి - మరలిపోయెను

(76 వ సర్గ సంపూర్ణం)

77 వ సర్గ

దశరథరాజు బంధుమిత్ర పరివారముతో అయోధ్యను జేరుకొనుట

402. అంత రాముడు - తన చెంతను గల
విష్ణు చాపమును - వరుణునకొసగి
వసిష్టాదులకు - అంజలి ఘటించి
జనకుని జేరి - ఆనందించెను
తన తనయుడు - అతిలోక వీరుడని
కౌగిట జేర్చి - శిరమును మూర్కొనె
అందరు వెడలిరి - ఆనందముగా
అయోధ్యపురిని - జేరుటకొరకు

403. కడు విశాలమగు - రాజవీధుల
పన్నీరు చిలికి - పూలు పరచిరి
మంగళ ధ్వనులు - మిన్నుముట్టెను
పలుపలు రంగుల - ధ్వజములెగసెను
స్వస్తి పలికిరి - రావురోహితులు
జయనాదముల - దిక్కులు నిండెను
దశరథాదులు - ప్రవేశించిరి
ఆనందముతో - అంతఃపురమున

404. కౌసల్య సుమిత్ర - కైకేయాదులు
కొడుకులను కో - డళ్ళను దోడ్కొని

స్నానాదులు ప - న్నీట జేయించి
మణిభూషణ పీ - తాంబరములొసగి

దేవతలందరి - ఆశీస్సులకై
రామలక్ష్మణ - భరత శత్రుఘ్నులచే

దేవగణముల పూ - జింప జేసిరి
హారతులిచ్చి - ఆనందించిరి

405 సీతను గూడి - రామచంద్రుడు
ఊర్మిళను గూడి - లక్ష్మణుండును

మాండవిని గూడి - భరత కుమారుడు
శ్రుతకీర్తి గూ - డి శత్రుఘ్నుడును

దివ్య దేదీప్య మం - దిరములు జేరి
సుఖముల దేలుచు - హాయిగ నుండిరి

దశరథ నరపతి - అమరేంద్రుని వలె
హాయిగ నుండెను - రాజ్యమేలుచు

406. కొంతకాలమటు - గడచిన పిమ్మట
మేనమామ యగు - యుధాజిత్తుడు

దశరథు జేరి - ఇటుల పలికెను
తాతగారగు - కేకయరాజు

తన మనుమలను - జూడగోరిరి
అని పలుకగ ఆ - దశరథేశుడు

మిము గొనిపోవగ - మాతులుడొచ్చెను
జాలము చేయక - వేగ చనుడనె

407. జనకుని అనతి - శిరమున దాలిచి
గురుదేవులకు - ప్రణతులర్పించి

తాతను గాంచగ - గిరివ్రజపురికి
భరత శత్రుఘ్నులు - ఆనందముగా

మేనమామను - అనుసరించి జనె
తల్లిదండ్రులకు - సేవలు జేసెడి

సద్గుణవంతులు - రామలక్ష్మణులని
ఖ్యాతిగని మ - న్ననలు పొందిరి

408. దశరథ తనయుడు - రామచంద్రుడు
పితృవాక్య పరి - పాలన శీలుడు
రాచకార్యముల - ఎల్లవేళలా
తండ్రికి తోడుగ - సంచరించెను
మంత్రి పురోహిత - పురజనులందరు
శ్రీరాముని వే - నోళ్ళ బొగడగ
సీతతోడ శ్రీ - రాముడు శోభిల్లె
లక్ష్మితోడ శ్రీ - విష్ణువు వోలె

409. అనవరతము - శ్రీరాముని దలచు
సీత మనసు - రామునికే తెలుసు
సర్వ సులక్షణ - లక్షితజాతులు
సర్వలోకముల - పూజనీయులు
సీతపైన రా - ముని ప్రేమకన్న
రామునిపై - సీతప్రేమ మిన్న
సీతగూడి రఘు - రాముడు శోభిల్లె
లక్ష్మిని గూడిన శ్రీ - విష్ణువు వోలె

(77 వ సర్గ వంపూర్ణం)

బాలకాండ సమాప్తం

ఫలశ్రుతి

శ్రీ రామాయణ - కల్పతరువుపై
కవికోకిల వా - ల్మీకి రచించిన
శ్రీ రామాయణ - మధుర గానమును
అంజని సుతుని - అనతి మేరకు

రచన జేసితిని - రామదాసులకు
భక్తితో చదివిన - వినిన వారలకు
సీతారాములు - వాయుకుమారుడు
ఇత్తురు శుభములు - ఎల్లవేళలా

ఓం శాంతి శాంతి శాంతిః